




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 213 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 8 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :213 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 8 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## కేరళలో ముగిసిన ప్రచార హోరు...

# రేపు పోలింగ్

- కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం 6 గంటలకు తెర
- వరుసగా మూడోసారి అధికారం కోసం పినరయి విజయన్, గెలుపుపై ధీమాతో యూడీఎఫ్
- ఈసారి కచ్చితంగా ఖాతా తెరుస్తామంటున్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ
- ఏప్రిల్ 9న 2.71 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్న వైనం
- ప్రచార చివరి రోజున మూడు కూటముల భారీ రోడ్ షోలతో హోరెత్తిన కేరళ

- మిగతా2లో



# ఏపీ అగ్నిమాపక శాఖకు కొత్త రూపు...

## ఆధునిక వాహనాలు, పరికరాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- అగ్నిమాపక శాఖ ఆధునికీకరణకు ప్రభుత్వం శ్రీకారం
- రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, పరికరాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో పెరుగుతున్న హై-రైజ్ భవనాలకు అనుగుణంగా ఆధునికీకరణ జరగాలన్న సీఎం
- ప్రజల ప్రాణాలను కాపాడటమే తొలి ప్రాధాన్యమని అధికారులకు స్పష్టం
- మొత్తం రూ.252.93 కోట్లతో శాఖను బలోపేతం చేసేందుకు ప్రణాళిక

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. శాఖ ఆధునికీకరణలో భా గంగా మొత్తం రూ. 252.93 కోట్లతో చేప ట్టిన ప్రణాళికలో తొలి దశగా, రూ. 33.25 కోట్ల విలువైన నూతన వాహనాలు, అత్యా ధునిక పరికరాలను ముఖ్యమంత్రి చంద్రబా బు మంగళవారం ప్రారంభించారు. అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జెండా ఊపి కొత్త వాహనాలను సేవలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా అధికా రులు కొనుగోలు చేసిన పరికరాలు, వాహ నాల పనితీరును ముఖ్య మంత్రికి వివరిం చారు. తొలి విడతలో భాగంగా రూ. 18 కోట్ల వ్యయంతో 25 అధునాతన అగ్నిమాపక శకటాలు, రూ. 10 కోట్లతో హై ప్రెషర్ పంపులు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలు, రూ. 2.49 కోట్లతో 50 అత్యవసర రబ్బర్ బోట్లు, రూ. 2.08 కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెస ర్లను ప్రభుత్వం సమకూర్చింది. కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగిం చుకుని ఈ పరికరాలను అందుబాటులోకి తెచ్చిన అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమం లో సీఎం మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడటానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. రాజధానితో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఎత్తైన భవనాల (హై-రైజ్ బిల్డింగ్‌లు) నిర్మాణం పెరుగుతున్నందున, వాటికి అనుగుణంగా అగ్నిమాపక శాఖ ఆధునిక పరికరాలను సమకూర్చుకోవాలని సూచించారు. గతంలో అగ్నిమాపక విభాగంలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేదని, మళ్లీ అదే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విపత్తుల సమయంలో పొరుగు రాష్ట్రాలకు సైతం సహాయం చేసిన ఘనమైన చరిత్ర మనకు ఉందని గుర్తుచేశారు. అన్ని సవాళ్లను అధిగమించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా

- మిగతా2లో

# రాష్ట్రంలో ప్రతి ఉద్యోగాన్ని పక్కాగా ట్రాక్ చేయాలి

- రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న మంత్రి లోకేశ్
- ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ప్రతి ఉద్యోగాన్ని ట్రాక్ చేయాలని ఆదేశం
- ఒప్పందాలు చేసుకున్న 787 కంపెనీల పెట్టుబడుల గ్రౌండింగ్‌పై దృష్టి
- చిన్న, పెద్ద పరిశ్రమలు రెండూ సమానమేనని స్పష్టం చేసిన ప్రభుత్వం
- ఇప్పటివరకు 6.25 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించిన అధికారులు



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కలిపి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ఇప్పటివరకు ఇచ్చిన ప్రతి ఉద్యోగాన్ని పక్కాగా ట్రాక్ చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో మంగళవారం 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రుల ఉపసంఘం సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

రాష్ట్రానికి ఇప్పటివరకు వచ్చిన పరిశ్రమలు, వాటి ద్వారా కల్పించిన ఉద్యోగాలు, ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ పురోగతిపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటివరకు రాష్ట్ర యువతకు వివిధ రంగాల్లో 6.25 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకోవడానికి అనుసరిస్తున్న వ్యూహాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, “యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మేము వాగ్దానం చేశాం. ఆ లక్ష్య సాధనకు ప్రతిఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలి. నైపుణ్యం పోర్టల్

- మిగతా2లో



## ఏబీఎన్ ఆఫీస్ వద్ద వైసీపీ శ్రేణుల ఆందోళన..

- ఆర్కే వీకెండ్ కామెంట్ కథనంపై వైసీపీ శ్రేణుల నిరసన
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం ముట్టడికి యత్నం
- మావిగన్ వివాదాన్ని పక్కదోవ పట్టించేందుకేనని విమర్శలు
- అపోలో ఆసుపత్రి రోగులకు తీవ్ర అసౌకర్యం

**పెన్ పవర్ డెస్క్:**ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారమైన ‘వీకెండ్ కామెంట్ బై ఆర్కే’ కథనంపై వైసీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హైదరాబాదులోని ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వైసీపీ అధినేత, ఏపీ

- మిగతా2లో


## గతంలో చేసిన తప్పే చంద్రబాబు మళ్లీ చేస్తున్నారు

- కూటమి ప్రభుత్వం ఒకే ప్రాంతానికి ప్రాధాన్యతను ఇస్తోందన్న ధర్మాన
- ఉత్తరాంధ్ర, రాయలసీమకు అన్యాయం జరుగుతోందని విమర్శ
- రాజ్యాంగ విరుద్ధంగా అమరావతిని శాశ్వత రాజధాని చేశారని మండిపాటు



**పెన్ పవర్ డెస్క్:**అభివృద్ధి వికేంద్రీకరణే అసలైన ప్రజాస్వా మ్యమని, కూటమి ప్రభుత్వం కేవలం ఒకే ప్రాంతానికి ప్రాధాన్యతనిస్తూ ఉత్తరాంధ్ర, రాయలసీమలకు అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నేత ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు. శ్రీకాకుళంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...

- మిగతా2లో



## ఈ రాత్రికి ఓ జాతి మొత్తం అంతమైపోతుంది...

### ఇరాన్ ప్రజలను దేవుడే కాపాడాలి: ట్రంప్

- ఇరాన్‌ను ఉద్దేశించి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- ఒప్పందం కుదరకపోతే నాగరికత అంతమవుతుందని హెచ్చరిక
- ట్రూత్ సోషల్‌లో తీవ్రమైన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు
- పాలన మార్పుతో అద్భుతాలు జరగవచ్చని వ్యాఖ్య
- 47 ఏళ్ల దోపిడీ, అవినీతికి ఈ రాత్రితో ముగింపు అని పేర్కొన్న ట్రంప్

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో ఒప్పందానికి ఇరాన్ అంగీకరించని పక్షంలో తీవ్ర

- మిగతా2లో

## ఆదాయానికి మించిన ఆస్తులు...

### దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి అరెస్ట్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కాళింగిరి శాంతిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం ఆమె నివాసంతో పాటు పలు ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో భారీగా అక్రమాస్తులు బయటపడటంతో


- మిగతా2లో

## కాలేజీ విద్యలో మార్పులు, వేగంగా ఇళ్ల నిర్మాణం...

### అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- ప్రభుత్వ పథకాల అమలుపై ఆర్టీజీఎస్ నుంచి సీఎం సమీక్ష
- 5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- కాలేజీ విద్యలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్పులు
- ప్రమాదాల నివారణ, ప్రజా భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన
- అవేర్ 2.0 మొబైల్ యాప్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

- మిగతా2లో



## మా రెడ్ లైన్స్ దాటొద్దు...

### ట్రంప్ హెచ్చరికలకు ఘాటుగా బదులిచ్చిన ఇరాన్

- వెనక్కి తగ్గేది లేదంటూ ఇరాన్ తీవ్ర హెచ్చరిక
- ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పెరిగిన ఉద్రిక్తతలు
- ఇప్పటికే అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై దాడులు చేశామని ప్రకటన
- ప్రాంతీయ ఆయిల్, గ్యాస్ కేంద్రాలను ధ్వంసం చేస్తామని బెదిరింపు



**పెన్ పవర్ డెస్క్:** మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అమెరికా విధించిన గడువు సమీపిస్తున్న వేళ, ఇరాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. తమ ‘రెడ్ లైన్స్’ (హద్దులు) దాటితే తీవ్ర పరిణామాలు తప్పవని, తమ స్పందన మధ్యప్రాచ్యం దాటి విస్తరిస్తుందని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ స్పష్టం చేసింది. ఇప్పటికే అమెరికా, ఇజ్రాయెల్ సైనిక స్థావరాలపై బాలిస్టిక్, క్రూజ్ క్షిపణులతో పాటు డ్రోన్లతో దాడులు చేసినట్లు

### ‘మావిగన్’ నుంచి డైవర్షన్ కోసమే ఏబీఎన్ రాధాకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు



- మహిళలను కించపరిచేలా దిగజారుడు వ్యాఖ్యలు చేశారని ఫైర్
- ‘మావిగన్’ చర్చను పక్కదారి పట్టించేందుకే ఈ దాడి అని ఆరోపణ
- రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్
- చంద్రబాబు, పవన్ మౌనాన్ని తప్పుబట్టిన వైఎస్ జగన్

- మిగతా2లో

## రాబోయే 48 గంటలు ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టొద్దు..

### ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన

- ఈ రాత్రి ప్రపంచచరిత్రలో కీలక ఘట్టంలా నిలిచిపోతుందన్న ట్రంప్
- ఓ నాగరికత ముగిసిపోతుందని ఇరాన్ కు తీవ్ర హెచ్చరిక
- ఇరాన్ లోని భారత పౌరుల పరిస్థితి పట్ల అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం
- తదుపరి 48 గంటల పాటు ఇళ్లకే పరిమితం కావాలని సూచన
- సైనిక స్థావరాలు, విద్యుత్ కేంద్రాలకు దూరంగా ఉండాలని స్పష్టం






# ఆదాయానికి మించిన ఆస్తులు... దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

ఆమెను అదుపులోకి తీసుకున్నారు. శాంతిని విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి ఏప్రిల్ 21 వరకు రిమాండ్ విధించారు. దాంతో ఆమెను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. మంగళవారం ఉదయం తాడేపల్లి, ఉండవల్లితో పాటు మొత్తం నాలుగు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టారు. సుమారు ఆరు గంటల పాటు సాగిన ఈ సోదాల్లో విశాఖపట్నం ఎండాడలో ఒక విలాసవంతమైన ఫ్లాట్, తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జీం2 భవనాన్ని గుర్తించారు. వీటితో పాటు 770 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి వస్తువులు, రూ.1.15 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లో మరో రూ.3 లక్షలు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం ఉన్నట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. కాళింగిరి శాంతి గతంలోనూ పలు వివాదాలతో వార్తల్లో నిలిచారు. అక్రమాల ఆరోపణల కారణంగా గత ఏడాది జులై నుంచి ఈ ఏడాది మార్చి వరకు ఆమె సస్పెన్షన్‌లో ఉన్నారు. హైకోర్టు ఆదేశాలతో ఇటీవలే ఆమెను విధుల్లోకి తీసుకున్నారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పేరుతో ముడిపడి పలు ఆరోపణలు రాగా, వాటిని ఆమెతో పాటు విజయసాయిరెడ్డి కూడా ఖండించడం తెలిసిందే.

# ఏబీఎన్ ఆఫీస్ వద్ద వైసీపీ శ్రేణుల ఆందోళన..

- మొదటి పేజి తరువాయి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 'మావిగన్' వ్యాఖ్యలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యజమాని, ప్రముఖ పాత్రికేయుడు రాధాకృష్ణ తన వీకెండ్ కామెంట్ లో విశ్లేషణ చేశారు. ఈ కథనం అటు ఏబీఎన్ ఛానల్ లో, ఇటు ఆంధ్రజ్యోతి దినపత్రికలో కొత్త పలుకు కాలమ్ లో ప్రచురితమైంది. ఇందులో రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ క్యాడర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఏపీ మహిళలను అవమానించారంటూ రాధాకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే అంశంపై మంగళవారం ఉదయం హైదరాబాద్ లోని ఫిల్మ్ నగర్ లో ఉన్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ ఆఫీసును ముట్టడించేందుకు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు తరలివచ్చారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆఫీసు వద్ద ట్రాఫిక్ జామ్ అయింది. వైసీపీ నాయకులు, కార్యకర్తలు తమ వాహనాలను రోడ్డుపైనే పార్క్ చేయడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలకు ఇబ్బందులు తప్పలేదు. సమీపంలోనే అపోలో ఆసుపత్రి ఉండడంతో చికిత్స కోసం వచ్చిన రోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నా వైసీపీ శ్రేణులు వినిపించుకోలేదు. నిరసనకారులు వైసీపీ నేత అంబటి రాంబాబు నేతృత్వంలో ఏపీ నుంచి హైదరాబాద్ కు వచ్చినట్లు తెలుస్తోంది.

# 'మావిగన్' నుంచి డైవర్షన్ కోసమే ఏబీఎన్ రాధాకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నాయకుల భార్యలను ఉద్దేశించి రాధాకృష్ణ అత్యంత అసహ్యకరమైన, దిగజారిన భాషను ఉపయోగించారని, ఇది మహిళలను ఉద్దేశపూర్వకంగా అవమానించడమేనని జగన్ తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు కేవలం విమర్శ కాదని, మహిళల ఆత్మగౌరవంపై చేసిన దాడిగా భావించాలని ఆయన అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేశారు.

**జగన్ ట్వీట్ ఇదే...!**

"రేపు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మీ భార్యలను మీ భార్యలు కాదని చెబితే, మీరు దాన్ని నమ్మి, మీ సొంత భార్యలను అక్కచెల్లెళ్లుగా భావించి మరీ పెళ్లి సంబంధాలు చూసే స్థాయికి దిగజారిపోతారు. అంతగా వెన్నెముకలేని నాయకులు వైసీపీలో ఉన్నారు!" అంటూ వేమూరి రాధాకృష్ణ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ లో వ్యాఖ్యానించారు. మహిళలను ఉద్దేశించి ఇలాంటి అసహ్యకరమైన, దిగజారిన భాషను ఉపయోగించడం, వారిని రాజకీయ చర్చల్లోకి లాగడం విమర్శ కానే కాదు. ఆ వ్యాఖ్యలు మహిళలను అవమాన పరచడమే కాకుండా, వారిని కించపరిచేలా చేసిన దాడిగానే భావించాలి. ఎలాంటి వివక్ష పూరిత జర్నలిజం చేస్తున్నారన్నదానిపై ఈ వ్యాఖ్యలు తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇవి మహిళలను అవమానించడానికే కాదు, ప్రజల్లో 'మావిగన్ ప్రతిపాదనపై జరుగుతున్న చర్చను దారి మళ్లించడానికి ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నం.

'మావిగన్ ప్రతిపాదనను రాజకీయంగా ఎదుర్కోలేక, చంద్రబాబు, ఆయనకు అనుకూలంగా ఉన్న మీడియా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోంది. దీంట్లో భాగంగా తప్పుడు ప్రచారాలు చేయడమే కాకుండా దూషణలకు కూడా దిగారు. మేము శాంతియుతంగా నిరసనలు చేపట్టి, రాధాకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాం. ఇంత తీవ్రమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ, మా నాయకులు, కార్యకర్తలు ఎక్కడా హింసకు పాల్పడకుండా, శాంతియుతంగా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ అత్యంత సంయమనంతో వ్యవహరించారు. ఈ జుగుప్సాకర వ్యాఖ్యలను ఖండించకుండా, చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలకు మద్దతు ఇవ్వడం, మహిళల పట్ల వారికి ఉన్న అవమానకర ధోరణిని, ద్వేషభావాన్ని చూపిస్తోంది. రాధాకృష్ణపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బాధ్యతారహిత, విషపూరిత వ్యాఖ్యలను సమర్థించిన నాయకుల వైఖరిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం" అంటూ జగన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

# కాలేజీ విద్యలో మార్పులు, వేగంగా ఇళ్ల నిర్మాణం...

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికతో, వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరి, వారిలో సంతృప్తి కలిగించేలా సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ఆయన వివిధ శాఖల పనితీరుపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

**ఇళ్ల నిర్మాణం, ఇసుక సరఫరాపై కీలక ఆదేశాలు**

ఈ ఏడాది మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఇళ్ల నిర్మాణంతో పాటు, ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను కూడా వెంటనే ప్రారంభించాలని సూచించారు. సర్వే ప్రకారం సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి వీలైనంత త్వరగా స్థలాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఇక, వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే నిల్వలు పెంచుకోవాలని చెప్పారు. ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తున్నందున, రవాణా పేరుతో రీచ్‌ల వద్ద, స్టాక్ యార్డుల వద్ద అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా కఠిన నిఘా ఏర్పాటు చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

**కాలేజీ విద్యలో సమూల మార్పులు**

రాష్ట్రంలో కాలేజీ విద్యను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పటిష్ఠం చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. కాలేజీ విద్యలో రీ-ఓరియెంటేషన్ తీసుకురావాల్సిన అవసరం ఉందని, దీనిపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలతో నిరంతరం అనుసంధానమవుతూ, సాంప్రదాయ కోర్సులతో పాటు పరిశ్రమల అవసరాలకు తగిన డిమాండ్ ఉన్న కొత్త కోర్సులను ప్రవేశపెట్టేలా కరిక్యులమ్‌ను రీ-స్ట్రక్చర్ చేయాలన్నారు. విశ్వవిద్యాలయాల ర్యాంకింగులు మరింత మెరుగుపడాలని, విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీతో పాటు ఇతర యూనివర్సిటీలు కూడా ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్యామండలి (హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్) మరింత చురుగ్గా వ్యవహరించాలని చెప్పారు.

**ప్రజా భద్రతకు పెద్దపీట.. ప్రమాదాల నివారణపై దృష్టి**

మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎలాంటి ఫిర్యాదులకు తావుండకూడదని సీఎం స్పష్టం చేశారు. క్రీడల ప్రోత్సాహానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) తన కార్యకలాపాలను పెంచాలని, 5కే రన్ వంటి కార్యక్రమాలతో యువతలో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని అన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలను కఠినంగా అమలు చేయడానికి ముందు, హెల్మెట్ వాడకం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్, కేబుల్ తీగలు వేలాడటం వల్ల జరుగుతున్న అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని గట్టిగా హెచ్చరించారు.

**పిడుగుపాటు హెచ్చరికలు... అవేర్ 2.0 యాప్ ఆవిష్కరణ**

పిడుగుపాటు వల్ల ప్రజల ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ముందస్తు హెచ్చరికలు పంపుతున్నా, మరణాలు సంభవించడంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. టెక్నాలజీని వినియోగించడంతో పాటు, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఫలానా టవర్ లొకేషన్ పరిధిలో పిడుగులు పడే ప్రమాదం ఉందని నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు తెలియజేసే వ్యవస్థను పరిశీలించాలని ఆదేశించారు. సమీక్ష అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన 'అవేర్ 2.0' మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి ఉద్యోగాన్ని పక్కాగా ట్రాక్ చేయాలి

- మొదటి పేజి తరువాయి

తరహాలోనే, ఆధార్ లేదా కేవైసీ అనుసంధానంతో ప్రతి ఉద్యోగాన్ని ట్రాక్ చేసేందుకు ఒక బలమైన వ్యవస్థను రూపొందించాలి" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ దృష్టిలో చిన్న పరిశ్రమలు, పెద్ద పెట్టుబడులు రెండూ సమానమేనని, ఉద్యోగాల కల్పనే తమకు అత్యంత ముఖ్యమని ఆయన తేల్చిచెప్పారు. పెట్టుబడుల గ్రౌండింగ్‌పై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. దీనిపై ప్రతివారం సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతుల ప్రక్రియను సింగపూర్, దుబాయ్ కంటే సులభతరం చేయాలని మంత్రి లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. "పరిశ్రమలకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు, నిరభ్యంతర పత్రాలను (ఎన్వోసీ) మ్యాపింగ్ చేసి, వాటి పురోగతిని పర్యవేక్షించేందుకు ఒక ట్రాకింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న 787 కంపెనీలను నిరంతరం ట్రాక్ చేస్తూ, అవి కార్యరూపం దాల్చేలా చూడాలి" అని ఆదేశించారు.

ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఈడీబీ)ను మరింత బలోపేతం చేయాలని, ప్రతి శాఖ ఈడీబీ ట్రాకర్‌ను పర్యవేక్షించేందుకు ఒక సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌ను నియమించాలని సూచించారు. ఎంఎస్ఎంఈ పార్కులు, టెక్స్‌టైల్ ఇండస్ట్రీకి పవర్ బ్యాంకింగ్ వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, పి. నారాయణ, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేశ్, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, పరిశ్రమలు, ఐటీ, నైపుణ్యాభివృద్ధి తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీ అగ్నిమాపక శాఖకు కొత్త రూపు...

- మొదటి పేజి తరువాయి

సద్వినియోగం చేసుకుని అగ్నిమాపక శాఖను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గతంలో చేసిన తప్పే చంద్రబాబు మళ్లీ చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

ఆయన ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. గతంలో హైదరాబాద్‌పైనే నిధులు కుమ్మరించడం వల్ల ఏపీకి నష్టం జరిగిందని, ఇప్పుడు అమరావతి విషయంలో చంద్రబాబు మళ్లీ అదే తప్పు చేస్తున్నారని హెచ్చరించారు. శ్రీకృష్ణ కమిటీ సూచనలను పెడచెవిన పెట్టడం సరికాదన్నారు. నిపుణుల కమిటీ నివేదికలను కాదని, రాజ్యాంగ విరుద్ధంగా అమరావతిని శాశ్వత రాజధానిగా మార్చారని ఆరోపించారు. దీని కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్ట సవరణ చేయించారని పేర్కొన్నారు. 80 ఏళ్ల వయసులో కూడా ఉత్తరాంధ్ర ప్రజలు వలస వెళుతున్నారని ధర్మాన ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. రూ. 3.30 లక్షల కోట్ల బడ్జెట్‌లో శ్రీకాకుళం ప్రాజెక్టులకు రూ. 1,000 కోట్లు కూడా ఇవ్వరా? అని ప్రశ్నించారు. అమరావతి మౌలిక వసతులకే రూ. 2 లక్షల కోట్లు కావాలని, అది పూర్తి కావడానికి 50 ఏళ్లు పడుతుందని స్వయంగా సీఎం చెబుతున్నారని విమర్శించారు. అన్ని ప్రాంతాలను సమానంగా చూడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని అన్నారు.

# రాబోయే 48 గంటలు ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టొద్దు..

ఈ రాత్రి తాము చేయబోయే దాడులతో ఓ నాగరికత ముగిసిపోతుందని, ఈ రాత్రి ప్రపంచ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ కు తీవ్ర హెచ్చరిక జారీ చేయడం పట్ల భారత కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లో నివసిస్తున్న భారత పౌరుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర హెచ్చరికలను జారీ చేసింది. రాబోయే 48 గంటల పాటు భారతీయులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడివారు అక్కడే ఇళ్లకు పరిమితం కావాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన డెడ్‌లైన్ సమీపిస్తుండటంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ హెచ్చరికలను భారతీయులందరూ తక్షణం పాటించాలని ప్రభుత్వం కోరింది. రాయబార కార్యాలయం జారీ చేసిన సలహాలో పలు కీలకమైన సూచనలు ఉన్నాయి. "తదుపరి 48 గంటల పాటు మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండండి. అనవసరంగా బయటకు రావద్దు. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సైనిక స్థావరాలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి సున్నితమైన ప్రాంతాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. బహుళ అంతస్తుల భవనాల్లో నివసించే వారు పై అంతస్తుల్లో ఉండవద్దు" అని స్పష్టం చేసింది. అత్యవసరంగా రహదారి ప్రయాణాలు చేయాల్సి వస్తే, తప్పనిసరిగా రాయబార కార్యాలయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే ఎంబసీ ఏర్పాటు చేసిన వసతి గృహాలు, హోటళ్లలో ఉన్నవారు తమ గదులను విడిచి బయటకు వెళ్లవద్దని, అధికారులతో నిరంతరం టచ్‌లో ఉండాలని కోరింది. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని లేదా ఒప్పందానికి రావాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 7-8 తేదీల్లోగా ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, వంతెనలపై తీవ్ర దాడులు తప్పవని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ రాత్రికి ఇరాన్ జాతి మొత్తం తుడిచిపెట్టుకుపోతుందని కూడా ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇరాన్‌లో ఉన్న విద్యార్థులు, వ్యాపారులు, యాత్రికులు సహా భారతీయులందరి భద్రతకే తమ ప్రథమ ప్రాధాన్యత అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

అత్యవసర సహాయం కోసం రాయబార కార్యాలయం 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక మొబైల్ నంబర్లను (o989128109115, o989128109102, o989128109109, o989932179359) అందుబాటులోకి తెచ్చింది. అలాగే ఏశీఅర్.వప్త్రతీఖఅఏఎఖ.ప్త్రశీఇ.ఱఅ ఈ-మెయిల్ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపింది. పరిస్థితి వేగంగా మారే అవకాశం ఉన్నందున, పౌరులందరూ అధికారిక ప్రకటనలను నిరంతరం గమనిస్తూ ఉండాలని విజ్ఞప్తి చేసింది.

# కేరళలో ముగిసిన ప్రచార హోరు... రేపు పోలింగ్

కేరళ అసెంబ్లీ ఎన్నికల హోరాహోరీ ప్రచారానికి మంగళవారం సాయంత్రం 6 గంటలతో తెరపడింది. మూడు వారాలకు పైగా సాగిన ఈ ఉత్కంఠభరిత రాజకీయ యజ్ఞం ముగియడంతో రాష్ట్రమంతా ఇప్పుడు ఏప్రిల్ 9న జరిగే పోలింగ్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ప్రచార పర్వం ముగియడంతో ఇక బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మైకులు మూగబోనున్నాయి.

ప్రచారానికి చివరి రోజైన మంగళవారం కేరళ వీధులు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అధికార ఎల్డీఎఫ్, ప్రతిపక్ష యూడీఎఫ్, ఎన్డీఏ కూటములకు చెందిన అభ్యర్థులు, కార్యకర్తలు భారీ రోడ్ షోలు, డప్పు చప్పుళ్లు, రంగురంగుల ఊరేగింపులతో హోరెత్తించారు. తమ అభ్యర్థే గెలవబోతున్నారన్న ధీమాతో ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు కనిపించడం ఈ చివరి ఘట్టం ప్రత్యేకత. ఇది కేరళ రాజకీయ సంస్కృతికే ప్రత్యేకం అనదగ్గ రీతిలో, ఒక భారీ శక్తి ప్రదర్శనగా నిలిచింది. చట్టప్రకారం నాయకులందరూ తమ తమ నియోజకవర్గాలకు తిరిగి వెళ్లి, పోలింగ్‌కు ముందు చివరి వ్యూహాలపై దృష్టి సారిస్తారు. ఆ తర్వాత గురువారం (ఏప్రిల్ 9) అసలైన సమరానికి తెరలేస్తుంది. రాష్ట్రంలోని 2.71 కోట్ల మంది ఓటర్లు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం) బటన్ నొక్కి, తమ తీర్పును వెలువరించనున్నారు. ఈ ఎన్నికల బరిలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ చారిత్రక విజయంపై కన్నేశారు. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి కేరళ రాజకీయాల్లో అపూర్వమైన రికార్డు సృష్టించాలని ఆయన భావిస్తున్నారు. అభివృద్ధి, కొనసాగింపు నినాదాలతో ఎల్డీఎఫ్ ప్రజల ముందుకు వెళ్లింది. అయితే, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి మాత్రం గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేస్తోంది. వయనాడ్‌లో ప్రచారం చేసిన ప్రియాంక గాంధీ, ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసొస్తుందని, సునాయాసంగా గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

మరోవైపు, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఈసారి కేరళలో తమ ఉనికిని బలంగా చాటాలని చూస్తోంది. 2021లో ఒక్క సీటు కూడా గెలవని ఆ పార్టీ, ఈసారి కచ్చితంగా ఖాతా తెరవడమే కాకుండా, పలు స్థానాలు గెలిచి రాష్ట్ర రాజకీయాల్లో నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి, పినరయి విజయన్ వంటి నేతల మధ్య జరిగిన వాడీవేడీ మాటల యుద్ధం కూడా రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది.

# ఈ రాత్రికి ఓ జాతి మొత్తం అంతమైపోతుంది...

## ఇరాన్ ప్రజలను దేవుడే కాపాడాలి: ట్రంప్

- మొదటి పేజి తరువాయి

పరిణామాలు తప్పవని హెచ్చరించారు. "ఈ రాత్రికే ఓ నాగరికత మొత్తం అంతమైపోతుంది, మళ్లీ తిరిగి తీసుకురాలేని విధంగా అంతరించిపోతుంది" అని ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. "అలా జరగాలని నేను కోరుకోవడం లేదు, కానీ బహుశా అదే జరుగుతుంది" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో 'సంపూర్ణ పాలన మార్పు' జరిగి, వివేకవంతులైన, కొత్త ఆలోచనాపరులు అధికారంలోకి వస్తే విప్లవాత్మకమైన అద్భుతాలు కూడా జరగవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. "ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు?" అని ప్రశ్నించారు. ప్రపంచ సుదీర్ఘ, సంక్లిష్ట చరిత్రలోనే ఇది అత్యంత కీలకమైన క్షణాలలో ఒకటని ట్రంప్ అభివర్ణించారు. 47 ఏళ్ల దోపిడీ, అవినీతి, మరణాలకు ఈ రాత్రితో ముగింపు పడుతుందని ఆయన పేర్కొన్నారు. "గొప్ప ఇరాన్ ప్రజలను దేవుడు ఆశీర్వదించాలి" అంటూ తన పోస్ట్‌ను ముగించారు. ట్రంప్ చేసిన ఈ తీవ్రమైన హెచ్చరిక వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటనే దానిపై అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# మా రెడ్ లైన్స్ దాటొద్దు...

- మొదటి పేజి తరువాయి

ఐఆర్జీసీ ప్రకటించింది. సౌదీ అరేబియాలోని రెండు అమెరికన్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లపై, ఇజ్రాయెల్ సైనిక సామగ్రి రవాణా చేస్తున్న ఓడపై కూడా కచ్చితమైన దాడులు చేశామని తెలిపింది. పౌర లక్ష్యాలపై తాము దాడి చేయబోమని, కానీ తమ పౌర సదుపాయాలపై దాడులు జరిగితే మాత్రం వెనక్కి తగ్గేది లేదని, ప్రతీకారం తీర్చుకుంటామని తేల్చిచెప్పింది.

మధ్యప్రాచ్యం ప్రాంతంలోని ఆయిల్, గ్యాస్ సౌకర్యాలను సంవత్సరాల తరబడి పనిచేయకుండా నాశనం చేయగలమని కూడా ఇరాన్ బెదిరించింది. అమెరికా మిత్రదేశాల విషయంలో ఇప్పటివరకు తాము సంయమనం పాటించామని, ఇకపై ఆ నియంత్రణలు ఉండవని స్పష్టం చేసింది. మంగళవారం తన సోషల్ మీడియా ఖాతాలో ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఈ రాత్రికి ఒక నాగరికత అంతరించిపోతుంది. అది తిరిగి ఎప్పటికీ పునరుద్ధరించబడదు. అలా జరగాలని నేను కోరుకోవడం లేదు, కానీ బహుశా అదే జరుగుతుంది," అని పేర్కొన్నారు. ఇరాన్‌లో సంపూర్ణ పాలన మార్పు జరగనుందని, వివేకవంతులైన నేతలు అధికారంలోకి వస్తే అద్భుతాలు జరగవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. "ప్రపంచ చరిత్రలోనే ఇది అత్యంత కీలకమైన క్షణాలలో ఒకటి. 47 ఏళ్ల ఇరాన్ దోపిడీ, అవినీతి, మరణాలకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది" అని ట్రంప్ అన్నారు.

ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ కూడా అంతే దీటుగా బదులిచ్చింది. ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బకాయి మాట్లాడుతూ.. "పశుబలం ప్రదర్శించే తర్కం ఓడిపోవడం ఖాయం. మా నాగరిక దేశ సంస్కృతి, తర్కం, విశ్వాసాల శక్తి కచ్చితంగా గెలుస్తుంది. మా హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి మా సర్వశక్తులూ ఒడ్డుతాం. ఇరాన్ గెలుస్తుంది," అని ఆయన ధీమా వ్యక్తం

చేశారు. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని, కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గడువు విధించిన నేపథ్యంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇరాన్ ఆయిల్ ఎగుమతుల్లో 90 శాతం జరిగే ఖర్గ్ దీవిపై అమెరికా దాడులు చేసింది. గతంలో ఈ దీవిపై బాంబులు వేస్తామని ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే.

# చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

## అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**

గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు నేడు నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపిడిఓ అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు మండలాల్లో తీవ్ర వేసవి ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీరు, చల్లని నీటి సౌకర్యం అందించేందుకు , ప్రజా కూడలి



కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల అధికారులకు ఎమ్మెల్యే శముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశించారు. ప్రజల దాహార్తిని, వేసవితాపాన్ని తీర్చేందుకు ప్రతి ముఖ్య కేంద్రంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి, ఎండబారిన ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఆయన సూచించారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# వెలుగొండ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## అధికారులకు జల వనరులశాఖ మంత్రి రామానాయుడు ఆదేశం



**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 7**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రధానమైన వెలుగొండ ప్రాజెక్టు పనులను జూన్ నాటికి పూర్తి చేసేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మార్కాపురం,, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం తిదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు గారు లతో కలిసి కొల్లం వాగు నుంచి సొరంగం ద్వారా ప్రయాణించి పనుల పనితీరును స్వయంగా పరిశీలించారు. అనంతరం దోర్నాల టన్నెలు వద్దకు చేరుకొని ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించారు. అనంతరం ఫీడర్ కెనాల్ వద్ద వెలిగొండ ప్రాజెక్టు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుపై ప్రతి పది రోజులకు ఒకసారి అడిగి తెలుసుకుంటున్న విషయాన్ని వివరించారు. 70 శాతం హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తయినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా తన్నేల్ వన్ లో 1.20 లక్షల క్యాబిక్ మీటర్ల మట్టిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని అధికారులకు తెలిపారు. అదేవిధంగా నిర్వాసితులకు చెల్లించాల్సిన 900 కోట్ల రూపాయలను ఏప్రిల్ నుంచి జూన్ వరకు విడుదల వారీగా చెల్లిస్తామని వివరించారు. వచ్చే రెండు నెలల్లో పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రభుత్వ నెరవేర్చాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో ప్రాజెక్టుకు సంబంధించి 1200 కోట్ల బిల్లులు చెల్లించామని వివరించారు. ఇన్ని పనులు ఉన్న వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు చెప్పి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాయల మరాఠీని మరిపించేలా వ్యవహరించారని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలను గ్రహించి తమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత,గారు వెలుగొండ ప్రాజెక్టు సీఈ కె.రమేష్, ఎస్ఈ అబు తలీం, ఈఈ కృష్ణారెడ్డి, డీఈ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో పారిశుధ్యంపై ఎమ్మెల్యే ఇంటూరి అసంతృప్తి

## పర్యవేక్షణ సరిగాలేదని అధికారులపై ఆగ్రహం - మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ పై సమీక్ష చేసిన ఎమ్మెల్యే

## -ఇకనుంచి ఉదయాన్నే వార్డుల్లో పర్యటిస్తా - నాగేశ్వరరావు -తీరు మారకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరిక

**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**

మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ విభాగం పనితీరు సరిగాలేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బందిపై పర్యవేక్షణ కూడా సరిగా లేదన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయానికి ఆకస్మికంగా వెళ్లిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు కమిషనర్ అనూషతోపాటు శానిటేషన్ సూపర్వైజర్లు, మేస్త్రిలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో పారిశుధ్యం సరిగాలేదంటూ ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొన్నిచోట్ల రోజుల తరబడి కాలువల్లో చెత్తను క్లియర్ చేయడం లేదని, మరికొన్నిచోట్ల తూతూమంత్రంగా పనిచేస్తుండడం వల్ల దుర్వాసన వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడెక్కడ అలాంటి పరిస్థితి ఉందో, వార్డుల వారీగా ఆయన వివరించారు. కమిషనర్ ఒక్కరే సక్రమంగా పనిచేస్తే సరిపోదని, సిబ్బంది మొత్తం బాధ్యతతో



పనిచేసినప్పుడే శుభ్రమైన వాతావరణం ఏర్పడి ప్రజల హర్షిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా చెత్త పేరుకుపోయే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. దుకాణదారులు, తోపుడుబండ్ల వ్యాపారులు రాత్రిపూట చెత్తను రోడ్లు, సైడ్ కాలవల్లో ఇష్టానుసారంగా వేస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాంటివారికి పారిశుధ్యంపై ఎందుకు అవగాహన కల్పించడం లేదని కమిషనర్ ను ప్రశ్నించారు. వారందరికీ అవగాహన కల్పించాలని, అప్పటికి మార్పు రాకపోతే జరిమానాలు విధించాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే పారిశుధ్య సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే, వారిని వెంటనే తొలగించాలని కూడా ఎమ్మెల్యే ఆదేశించారు. మరో వారం రోజుల్లో మున్సిపాలిటీలో పరిస్థితి చక్కబడాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అధికారులతో అన్నారు. వారం తర్వాత ప్రతిరోజూ ఉదయాన్నే తాను కూడా స్వయంగా వార్డుల్లో పర్యటనకు వస్తానని చెప్పారు.

# ఉపాధి హామీ పథకాన్ని అభివృద్ధి చేయాలి

## జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు



**దొనకొండ ఏప్రిల్ 7 పెన్ పవర్ :**

స్థానిక దొనకొండ మండలంలోని గ్రామపంచాయతీలలో ప్రస్తుతం జరుగుతున్న కరువు పని మీద గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు తో మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ రివ్యూ నిర్వహించడం జరిగింది కరువు పనికి వచ్చే శ్రామికులు




కరువు పనికి ఎందుకు హాజరు శాతం దగ్గుతుందో గల కారణాలు తెలియజేయాలనీ ఫీల్డ్ అసిస్టెంట్స్ ను మరియు ఆయా గ్రామ పంచాయతీల అభివృద్ధి అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2000 మంది పనిచేయాల్సిన శ్రామికులు 710 మంది మాత్రమే అంత తక్కువ హాజరు అయ్యారు. గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ తప్పనిసరిగా హాజరు శాతం పెరిగే విధంగా బాధ్యత తీసుకోవాలని ఆయన తెలియజేసారు. అలాగే పంచాయతీలలో జరుగుతున్న శానిటేషన్ మరియు తాగునీరు గురించి కూడా అధికారులతో రివ్యూ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ బి.రమాదేవి ఎంపీడీఓ వి వసంతరావు నాయక్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు రాధాకృష్ణమూర్తి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్ కుమార్ ఎంఈఓ సాంబశివరావు విద్యుత్ ఏ ఈ నాగూర్ ఏపీఓ కళ్యాణి ఎం సి ఓ రమేష్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిన్నకండ్లేరు చెరువుకు గండి

# రైతుల్లో ఆందోళన..!

## అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..?

## తక్షణ మరమ్మతుల కోసం డిమాండ్



**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 7**

మండల కేంద్రంలోని చిన్నకండ్లేరు చెరువుకు మళ్లీ గండి పడడంతో స్థానిక రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. గతంలో కూడా లీకేజీ కారణంగా చెరువులోని నీరు వృథా అయిన ఘటన మరువకముందే, మరోసారి అదే పరిస్థితి పునరావృతం కావడం రైతాంగాన్ని కలవరపెడుతోంది.ఎండాకాలం ప్రారంభమైన ఈ సమయంలో చెరువు నీరు వృథా కావడం వల్ల భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రమాదం ఉందని రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.చెరువు కట్ట దిగువ భాగంలోని లెఫ్ట్ కెనాల్ నుంచి భారీగా నీరు బయటకు వెళ్లిపోతుండటంతో పరిస్థితి మరింత విషమిస్తోంది.చెరువు అంతర్భాగంలో గండి పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో చెరువును పరిశీలించిన వెలుగొండ ప్రాజెక్ట్ తీగలేరు (టీ-5) సాధన సమితి సభ్యులు, రైతు సంఘం నాయకులు జీవి గురునాథం, కె. జానకి రఘు, కొత్త చిన్న మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలోని కంభం చెరువు తర్వాత రెండవ అతిపెద్ద చెరువు చిన్నకండ్లేరు అని తెలిపారు. ఇంత ముఖ్యమైన నీటి వనరును నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.గతంలో కూడా ఇలాగే లీకేజీ ఏర్పడినప్పుడు తూతూ మంత్రంగా మరమ్మతులు చేసి సమస్యను మూలంగా పరిష్కరించలేదని వారు విమర్శించారు. ఈసారి మాత్రం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్ చేశారు. చెరువు కట్ట ఇరువైపులా ముల్లకంప చెట్లు, అడవి మొక్కలు విస్తరించి ఉన్నప్పటికీ వాటిని తొలగించేందుకు కూడా అధికారులు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం చెరువు ఆయకట్టు కింద వరి, మిరప, మొక్కజొన్న తదితర పంటలు సాగులో ఉన్నాయని, నీరు ఇలాగే వృథా అయితే పంటలతో పాటు త్రాగునీటి సమస్య కూడా తలెత్తే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఇదే సమస్య ఎదురవుతున్నప్పటికీ చెరువు పునరుద్ధరణపై ఇచ్చే హామీలు ఆచరణలోకి రావడం లేదని విమర్శించారు.చిన్నకండ్లేరు చెరువులో నీరు సమృద్ధిగా ఉంటే ఉమ్మడివరం, గారపెంట, చెన్నపాలెం, అక్కపాలెం, శతకోడు, తెల్లగట్ల తదితర గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని రైతులు అన్నారు.కాబట్టి చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టాల్సి వస్తుందని రైతు సంఘం నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్ట్ తీగలేరు సాధన సమితి సభ్యులు,తిప్పనబోయిన వెంకటేశ్వర్లు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# డ్రగ్స్ గంజాయి లేని సమాజాన్ని నిర్మిద్దాం

## -డివైఎఫ్ఐ యాంటీ డ్రగ్స్ ఫార్మ్ ఆధ్వర్యంలో జనచైతన్య జీపు యాత్ర

## -మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలని పట్టణంలో విద్యార్థుల ర్యాలీ

## - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే వీ పిచ్చయ్య

**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**

విద్యార్థులు యువకులు ప్రజలు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మూలించడం కోసం ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య అన్నారు.మంగళవారం డివైఎఫ్ఐ యాంటీ డక్స్ ఫోరం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ. ఐద్వా పిఎన్ఎమ్. జీప్ జాత కందుకూరి కి వచ్చిన సందర్భంగా పట్టణంలో విద్యార్థుల తోటి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కే వి పిచ్చయ్య మాట్లాడుతూ ప్రస్తుతం మన సమాజాన్ని వేధిస్తున్న అత్యంత ప్రమాదకర సమస్యలో గంజాయి మాదక ద్రవ్యాల వేసనం ప్రధానంగా మారింది. గంజాయికి అలవాటు పడిన మైకంలో చిన్నపిల్లలపై హత్యాచారాలు పెరిగిపోయాయని. ప్రకాశం జిల్లాలో ఏకంగా గంధాయ తోటలోనే పండిస్తూ అరెస్ట్ అయిన దాకలు కూడా ఉన్నాయన్నారు.రాష్ట్రంలో గంజాయి విపరీతంగా పెరిగిపోయిందని. దీనిని నివారించాల్సిన ప్రజాప్రతినిధులే గంజాయి తీసుకుంటూ పట్టుబడుతున్నారన్నారు. గంజాయి మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు చిన్న పిల్లలు యువకులు జాగ్రత్తగా ఉండాలని వాటికి దూరంగా ఉండాలని




గంజాయి డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మూలించడం కోసం చేస్తున్న జీపు యాత్రలో ఈ పోరాటంలో ప్రతి ఒక్కరు కలిసి రావాలని వారు అన్నారు. అనంతరం యాంటీ డక్స్ ఫోరం నాయకుడు సిహెచ్ వినోద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకి గంజాయికి దూరంగా ఉండాలని చాక్లెట్లు బిస్కెట్లు రూపంలో గంజాయి ముఖాలు వాళ్ళ వ్యాపారం కోసం యువకుల్ని నాశనం చేస్తున్నారని. పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థుల చేత మత్తు పదార్థాలు వాడకూడదని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరస్వామి. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి. ఐద్వా నాయకురాలు మున్వర్ సుల్తాన్. ఎస్.కె మల్లిక. ఎం పద్మ. కుమారి. పిఎన్ఎం జిల్లా నాయకురాలు సుజాత. డివైఎఫ్ఐ నాయకులు నవీన్. ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకాష్.ప్రశాంత్.విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళ లోకానికి రాధకృష్ణ క్షమాపణ చెప్పాలి

## ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద ధర్నా చేసిన ఎమ్మెల్యే తాటిపర్తి

## రాధకృష్ణ ఓ గజ్జి కుక్క అంటు ఘాటు విమర్శలు

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 7**

వైస్సార్సీపీ నాయకులను హేళన చేస్తూ, వారి భార్యలను,మహిళలను కించపరిచేలా వెటకారపు రోత రాతలు రాసిన ఏబియన్ ఆంధ్రజ్యోతి రాధ కృష్ణ మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. వైస్సార్సీపీ నాయకుల భార్యలపై ఏబియన్ ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై యర్రగొండపాలెం నాయకులతో కలిసి మంగళవారం హైదరాబాద్ లోని పత్రిక కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే తాటిపర్తిచంద్రశేఖర్ ను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులతో రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళల వ్యక్తిత్వ హననం చేస్తూ మహిళలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన రాధ కృష్ణ తన రోత వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తన రాజకీయ అవసరాల కోసం రాజకీయ వ్యభిచారిగా మారి పత్రిక యజమాని చంద్రబాబు నాయుడు కోసం, తెలుగుదేశం పార్టీ కోసం తచ్చాడుతున్న గజ్జి కుక్క రాధ కృష్ణ,వైస్సార్సీపీని నాయకుల భార్యలను




కించపరచడం లజ్జకరమైన విషయమని అన్నారు.నిత్యం రాసే వార్తలు కాకుండా వారంతపు పలుకులు పేరుతొ వైస్సార్సీపీని భ్రష్టు పట్టించాలని నీచపు చెత్త వార్తలు రాయడం జర్నలిస్ట్ గా తగదని అన్నారు. ఒక జర్నలిస్ట్ గా ఉన్న నువ్వు చంద్రబాబుకు ఊడిగం చేసి అవినీతిసొమ్ముతో అక్రమంగా కోట్లు గడించావని అన్నారు. పక్కా రాష్ట్రంలో తలదాచుకుంటూ పక్క



రాష్ట్రంలోని పార్టీలతో జతకట్టి వైస్సార్సీపీమీదా బురద చల్లాలని గజ్జిపట్టిన కుక్కల మారవని అన్నారు. మహిళలకు క్షమాపణ చెప్పాలని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్నామని, దాడి చేయాలనుకుంటే వైస్సార్సీపీ సత్తాముందు నువ్వు తట్టుకోలేవని అన్నారు.బూతులు రాసిన వాడిని వదిలేసి పోలీసులు మహిళలకు మద్దతుగా నిరసన తెలుపుతుంటే అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలొ,యర్రగొండపాలెం, దోర్నాల, పెద్దారవీడు,పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల నాయకులు పాల్గొన్నారు.

# పోకూరు వద్ద బైక్ ప్రమాదం



**వలేటివారిపాలెం , పెన్ పవర్, ఏప్రిల్ 7**

పోకూరు వద్ద హైవేపై మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్ అదుపుతప్పి కిందపడడంతో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. గాయపడిన వ్యక్తి కందుకూరు నుంచి కూనిపాలెం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

## మల్లవరంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 7**

మండలంలోని మల్లవరం గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు చలివేంద్రాన్ని ప్రారంభించారు. మంగళవారం నాడు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన డిపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఇటువంటి చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారితో పాటు పొదిలి ఈ ఓ ఆర్ డి శోభన్ బాబు, మాదాలవారిపాలెం సొసైటీ చైర్మన్ వై వెంకటేశ్వర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారెళ్ళ పద్మ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరం సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిపి ఓ వెంకటేశ్వరరావు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 7**

మండలంలోని మల్లవరం గ్రామ సచివాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీ జరిపారు. మంగళవారం నాడు ఆ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన వెంకటేశ్వరరావు సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా మన్ననలు పొందాలని ఆయన సూచించారు. అలాగే గ్రామంలో పారిశుధ్యపు నిర్వహణ గురించి ఆయన గ్రామస్తులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అలాగే తడి చెత్త, పొడి చెత్త సేకరణ పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వెంకటేశ్వరరావు తో పాటు పంచాయతీ కార్యదర్శి మారెళ్ళ పద్మ, మాదాల వారి పాలెం సొసైటీ చైర్మన్ వై వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి -డాక్టర్ రాహుల్

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 7**

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా వైద్యాధికారి డాక్టర్ రాహుల్ వైద్య సిబ్బందికి సూచించారు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని సి ఎస్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా మలేరియా ఆఫీసర్ డాక్టర్ రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యసిబ్బంది హాజరు, రోగులకు అందిస్తున్న సేవలు, అత్యవసర ఔషధ నిల్వలు, శుభ్రత, ల్యాబ్ కార్యకలాపాలు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో పెరుగుతున్న సీజనల్ వ్యాధులపై అప్రమత్తం ఉండాలని, ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడం, వేసవిలో వడదెబ్బ (సన్ స్ట్రోక్) నుంచి రక్షణ కోసం, అలాగే టీబీ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ మురళి, డాక్టర్ శంషూద్దీన్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతి చెందిన ఫోటోగ్రాఫర్ సుబ్బారావు కుటుంబానికి ఫోటోగ్రాఫర్ల సంఘం ఆర్థిక సహాయం



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 7**

అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన సుబ్బారావు కుటుంబానికి గిద్దలూరు లూయిస్ డాగ్ రే ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ 10,800 రూపాయలు ఆర్థిక సహాయం అందించి తమ తోటి ఫోటోగ్రాఫర్ పై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. కొమరోలు గ్రామానికి చెందిన సుబ్బారావు ఫోటోగ్రాఫర్ గా స్టూడియో నిర్వహిస్తున్నాడు. కాగా సుబ్బారావుకు రెండు కిడ్నీలు దెబ్బ తినడంతో గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్సలు పొందుతున్నాడు . కాగా మంగళవారం ఉదయం సుబ్బారావు తీవ్ర అస్వస్థకు గురి కావడంతో ఆయనను కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించేందుకు ఏర్పాటు చేస్తుండగా సుబ్బారావు మృతి చెందాడు. దీనితో సుబ్బారావు కుటుంబం దుఃఖ సాగరంలో మునిగిపోయింది .ఫోటోగ్రాఫర్ సుబ్బారావు మృతిచెందినట్టుగాసమాచారం అందుకున్న గిద్దలూరు ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం కొమరోలు వచ్చి, సుబ్బారావు మృతదేహంపై పూలమాలవేసి విషన్న వదనాలతో నివాళులర్పించారు .తమ ఫోటోగ్రాఫర్ల సంఘము అసోసియేషన్ ఒక మంచి ఫోటోగ్రాఫర్ ను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, సుబ్బారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సుబ్బారావు కుటుంబం ఈ దుఃఖ సాగరం నుంచి త్వరగా కోలుకోవాలని కోరుతూ, సుబ్బారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. తమ తోటి ఫోటోగ్రాఫర్ పై ఉన్న ప్రేమను రాగాలతో సుబ్బారావు కుటుంబానికి 10,800 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి తోటి ఫోటోగ్రాఫర్ సుబ్బారావు పట్ల తమకున్న మమతాను రాగాలను చాటుకున్నారు. ఆ మేరకు సుబ్బారావు కుటుంబ సభ్యులు లూయిస్ డాగ్ రే ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సుబ్బారావు మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, సంతాపం వ్యక్తం చేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# నేడు ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక

**వలేటివారిపాలెం, పెన్ పవర్,ఏప్రిల్ 07**

నేడు ఉపాధిహామీ కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శంకరరావు తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంనకు సంబందించి 21 పంచాయతీల్లో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణఉపాధిహామీ పనులపై ప్రజావేదిక నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈ ప్రజా వేదికలో ఉపాధిహామీ పనులతో పాటు ఆర్ డబ్ల్యూ ఎస్ పనులు, పంచాయతీరాజ్ మరియు ఎస్ ఈ ఆర్ పి పింఛన్లు పైన సామాజిక తనిఖీ, అనుబంధ శాఖల ద్వారా జరిగిన పనులను కూడా సామాజిక ఈ తనిఖీ బృందాలు ఇప్పటికే గ్రామ స్థాయిలో పరిశీలించారు. ఈ ప్రజావేదికలో తనిఖీ నివేదికను చదివి వినిపించడం జరుగుతుందని అన్నారు.

## మూడు రోజులపాటు హనుమంతరాయునిపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 7**




కొమరోలు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ చింతలపల్లి ఫీడర్ లో గల హనుమంత రాయుని పల్లె గ్రామానికి ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ వలసి వస్తున్నదని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. మండలంలో ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా అమలు జరుగుతున్న కొత్త లైన్ల ఏర్పాటులో భాగంగా ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు హనుమంతరాయపల్లి గ్రామంలో కొత్త లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు .ఆ కారణంగా హనుమంతు రాయిని పల్లె గ్రామానికి ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా ఆయన చెప్పారు. కావున ఆ గ్రామానికి చెందిన విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు కోరారు.

## విరాళాలు విరివిరిగా ఇచ్చి క్యూబాకు అండగా నిలబడదాం

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 7**

చిన్న దేశమైన క్యూబా తనకు లొంగడం లేదని కారణంతో అమెరికా కక్షగట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఈ నేపథ్యంలో విరివిగా విరాళాలు అందజేసి క్యూబాకు అండగా నిలబడదామని సిపిఎం పార్టీ నాయకులు ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం సిపిఎం పార్టీ నాయకులు క్యూబాకు సంఘీభావంగా విరాళాలు సేకరించారు. ఆయిల్ పై ఆధిపత్యం కోసం అమెరికా ప్రయత్నిస్తున్నదన్నారు. ఆయిల్ సంపదను, సహజ వనరులను స్వాధీనం చేసుకోవడం కోసం అమెరికా ఒక్కొక్క దేశం పై దాడి చేస్తూ వస్తున్నదన్నారు. ప్రస్తుతం ఇరాన్ పై యుద్ధం చేస్తున్న అమెరికా క్యూబా పై కూడా దాడి చేస్తామంటూ బెదిరిస్తూ ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నదని కష్టాలలో ఉన్న క్యూబా కు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, బక్కా జేసురత్నం, బక్కా ఏసురత్నం, జిలకర వెంకటనారాయణ, దేవదానం, తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

## *జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సైదా*

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 7**

అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా కోరారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో పాటు వడగండ్ల వాన వల్ల కోస్తా ఉత్తరాంధ్ర జిల్లాలలో తీవ్ర నష్టం వాటిల్లిందని, అంతేగాక పిడుగులు పడటం వల్ల దాదాపు తొమ్మిది మంది రైతులు, వ్యవసాయ కూలీలు మృతి చెందారని, ఈ ప్రమాదాల్లో మరో ఆరు మంది తీవ్రంగా గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని సైదా వివరించారు. పిడుగుపాటుల వల్ల ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 6 మంది మృత్యువాత పడ్డారని సైదా ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకోవాలని సైదా కోరారు. అలాగే అకాల వర్షాల వల్ల వరి మామిడి తోటలు, మొక్కజొన్న లాంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇందువల్ల రైతులు భారీగా నష్టపోవడం జరిగిందని సైదా చెప్పారు. మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి 50 లక్షలు చొప్పున



ఎక్స్గ్రేషియా అందజేయాలని, అకాల వర్షాలు పిడుగుల వల్ల దెబ్బతిన్న పంటల రైతులకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని సైదా కోరారు.

# మార్కాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధికి డిమాండ్

## ప్రయాణీకుల సౌకర్యాల పెంపుపై వినతి



**మార్కాపురం రూరల్, పెన్ పవర్ ఏప్రిల్ 7**

మార్కాపురం రోడ్ రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రయాణీకుల సౌకర్యాలను పెంచాలని మార్కాపురం ప్యాసింజర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గుంటూరు దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్‌కు సంఘం అధ్యక్షుడు ఓరుగంటి మల్లిక్ వినతిపత్రం సమర్పించారు. శ్రీశైలానికి సమీప ప్రధాన రైల్వే కేంద్రంగా, అలాగే ఇటీవల జిల్లా కేంద్రమైన మార్కాపురానికి ఈ స్టేషన్ అత్యంత కీలకమని పేర్కొన్నారు. అమృత భారత్ పథకంలో చేర్చినా అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని, ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రివేళల్లో రైళ్లు ఎక్కువగా నడుస్తుండటం, శ్రీశైలం ఘాట్ రోడ్డులో రాత్రి రవాణా పరిమితంగా ఉండటం వల్ల స్టేషన్‌లో వసతి గదులు, విశ్రాంతి సదుపాయాలు అవసరమని సూచించారు. స్టేషన్ పశ్చిమ భాగంలో రెండో ప్రవేశ ద్వారం నిర్మించాలని కోరారు. చర్లపల్లి--మార్కాపురం మధ్య రోజువారీ రైలు, హైదరాబాద్‌కు రాత్రి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించడంతో పాటు, కాచిగూడ ప్యాసింజర్ రైలును మార్కాపురం వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను డైలీగా నడపాలని కూడా కోరారు. ఇక గుంటూరు వైపు మధ్యాహ్న సమయంలో రైలు లేకపోవడం సమస్యగా మారిందని, వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాంతీయ అనుసంధానం, యాత్రికుల సౌలభ్యం దృష్ట్యా తమ డిమాండ్లను పరిశీలించాలని అసోసియేషన్ కోరింది.

# జూన్ నాటికి వెలుగొండ పనులను పూర్తి చేయాలి

## అధికారులకు జల వనరులశాఖ మంత్రి రామానాయుడు ఆదేశం





**ప్రకాశం, పెన్ పవర్ ఏప్రిల్ 7**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రధానమైన వెలుగొండ ప్రాజెక్టు పనులను జూన్ నాటికి పూర్తి చేసేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. మంగళవారం ఆయన మార్కాపురం,, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు లతో కలిసి కొల్లం వాగు నుంచి సొరంగం ద్వారా ప్రయాణించి పనుల పనితీరును స్వయంగా పరిశీలించారు. అనంతరం దోర్నాల టన్నెలు వద్దకు చేరుకొని ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వద్ద వెలిగొండ ప్రాజెక్టు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుపై ప్రతి పది రోజులకు ఒకసారి అడిగి తెలుసుకుంటున్న విషయాన్ని వివరించారు. 70 శాతం హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తయినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా టన్నేల్ వన్ లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని అధికారులకు తెలిపారు. నిర్వాసితులకు చెల్లించాల్సిన 900 కోట్ల రూపాయలను ఏప్రిల్ నుంచి జూన్ వరకు విడతల వారీగా చెల్లిస్తామని వివరించారు. వచ్చే రెండు నెలల్లో పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో ప్రాజెక్టుకు సంబంధించి 1200 కోట్ల బిల్లులు చెల్లించామని వివరించారు. ఇన్ని పనులు ఉన్న వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు చెప్పి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాయల మరాఠీని మరిపించేలా వ్యవహరించారని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలను గ్రహించి తమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, వెలుగొండ ప్రాజెక్టు సీఈ కె.రమేష్, ఎస్ఈ అబు తలీం, ఈఈ కృష్ణారెడ్డి, డీఈ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రాజుపాలెం స్వర్ణ గ్రామ స్పెషల్ అధికారిగా ఈరయ్య బాధ్యతలు స్వీకరణ



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 7**

కొమరోలు మండలం రాజుపాలెం స్వర్ణ గ్రామ స్పెషల్ అధికారిగా కొమరోలు పంచాయతీరాజ్ ఏఈ జి ఈరయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం ఈనెల రెండవ తేదీతో మునిసిపోయింది. దీనితో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేంతవరకు పరిపాలన సౌలభ్యం కొరకు, గ్రామపంచాయతీలకు స్పెషల్ అధికారులను నియమించారు. అందులో భాగంగా కొమరోలు మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. కాగా రాజుపాలెం స్వర్ణ గ్రామ స్పెషల్ అధికారిగా నియమించబడిన పంచాయతీ రాజ్ ఏఈ జి ఈరయ్య మంగళవారం స్వర్ణ గ్రామ కార్యాలయానికి వెళ్లి స్పెషల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ సందర్భంగా స్వర్ణ గ్రామ కార్యదర్శి, సిబ్బంది ఈరయ్యకు స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. రాజుపాలెం స్వర్ణ గ్రామ పరిధిలోని సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగిన వెంటనే తనకు తెలియజేయాలని స్పెషల్ అధికారి వీరయ్య ప్రజలను కోరారు.

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 7**

మండల కేంద్రమైన సిఎస్పురం లో ఎండలు తీవ్రత ఎక్కువ ఉండడంతో మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన పిడతల చిరంజీవి మజ్జిగ ప్యాకెట్లను మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రయాణికులకు వృద్ధులకు పంపిణీ చేశారు వేసవిలో చిరంజీవి ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురన్నారు ఈ కార్యక్రమంలో రేనాటి వెంకట్ నారాయణ కసీదు నవీన్ సోమిశెట్టి సుబ్బ రాచమడుగు ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# దేశానికి దిక్సూచిగా మారనున్న ఏపి రాజధాని

### బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి

**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 7**




ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయానికి మరింత బలం చేకూరింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) చట్టం-2026కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలుపగా, కేంద్ర గెజిట్ విడుదల చేయడంతో ఈ చట్టం అధికారికంగా అమలులోకి వచ్చింది. ఈ పరిణామంపై బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా నిలబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ లకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అమరావతి రాజధాని అంశంపై గతంలో నెలకొన్న అనేక అపోహలు, అనిశ్చితులు ఈ చట్టంతో పూర్తిగా తొలగిపోయాయని డాక్టర్ రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. ఇకపై రాజధాని అభివృద్ధి వేగంగా జరుగుతూ, రాష్ట్రానికి పరిపాలనా స్థిరత్వం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రజల్లో నూతన విశ్వాసాన్ని నింపడమే కాకుండా, అభివృద్ధి దిశగా అమరావతిని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. అలాగే దేశానికి ఏపి రాజధాని అమరావతి దిక్సూచిగా మారనుందని అన్నారు.

# రెండుపూటలా పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు

### -ఎంఈఓ నాగకుమార శర్మ

**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 7**



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రెండు పూటలా పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు తప్పవని కందుకూరు మండల విద్యాశాఖాధికారి ఎం. నాగకుమార శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా మార్చి 15వ తేదీ నుంచి ప్రభుత్వం ఒంటి పూట బడులను నిర్వహిస్తుందన్నారు. పలు ప్రైవేటు పాఠశాలల వారు రెండు పూటలా పాఠశాలలు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరూ కూడా పాఠశాలలను రెండు పూటలా నిర్వహించకూడదన్నారు. అలాగే ప్రభుత్వ ఆదేశాలకు మేరకు తల్లిదండ్రులు మీ యొక్క పిల్లలను (విద్యార్థులను) ప్రైవేటు పాఠశాలలకు ఒంటి పూట మాత్రమే పంపించవలనని ఆయన విన్నవించారు. మండల పరిధిలో ఏ ప్రైవేట్ పాఠశాలనైనా రెండు పూటలా నిర్వహిస్తే అట్టివారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

# పశ్చిమ ఆసియా యుద్ధం ప్రపంచానికి ముప్పు

## యుద్ధ విరమణ చెయ్యాలి - యూటీయఫ్, జెవివి



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**

ప్రస్తుతం పశ్చిమ ఆసియాలోని ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడిని ఖండిస్తున్నట్లు తక్షణమే అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విరమణ చర్యలు తీసుకోవాలని యూటీయఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంటేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం గిద్దలూరు యూటీయఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి డా. మొర్రి పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత 38 రోజులుగా జరుగుతున్నా అమెరికా సామ్రాజ్యవాదం నేడు ప్రపంచానికి ముప్పుగా మారిందన్నారు. అనేక దేశాలు గ్యాస్, ఆయిల్ కొరతతో ఆర్ధిక సంక్షోభంలో కురుకుపోయాయని, హార్మోజ్ జలసంధి ద్వారా జరిగే ఇంధన సరఫరా ఆగిపోవడంతో, ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. దానితో మన దేశంలో కూడా ఎరువులు, విద్యుత్, పారిశ్రామిక రంగాలు, హోటల్ పరిశ్రమ భారీగా దెబ్బ తిన్నదని తెలిపారు. ఈ ప్రభావం నిత్యావసర వస్తువులపై పడే అవకాశం ఉందని తెలిపారు. అంతర్జాతీయముగా చమురు ధరల దాటికి రూపాయి విలువ డాలర్ తో రు95 లకు పడిపోయిందని. దానితో దేశంలో దిగుమతులు పెరిగి ఎగుమతులు తగ్గి, వాణిజ్య లోటు భారీగా పెరిగిందన్నారు. తద్వారా విదేశీ అప్పులు కూడా పెరిగిపోతున్నాయి అన్నారు. జెవివి నాయకులు స్వరూపరెడ్డి మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదంతో మొన్న వెనుజుల అధ్యక్షులు మధురోను, అతని భార్యను దౌర్జన్యంగా ఎత్తుకెళ్లి అమెరికా లో జైల్లో బంధించడం, తదుపరి క్యూబా, మెక్సికో, గ్రీన్ ల్యాండ్ అని ప్రకటించడం చూస్తుంటే అమెరికా అన్ని దేశాలను స్వాదీనం చేసుకుని ఏకచత్రాధిపత్యంగా ప్రపంచాన్ని ఏలాలని చూస్తున్నట్లు ఉంది అన్నారు. కాబట్టి ఐక్య రాజ్య సమితి జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపే చర్యలు తీసుకోవాలని, ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభం నుండి కాపాడాలని కోరుచున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉద్యోగుల సంఘం అద్యక్షుడు రవీంద్రారెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీ ఆవులయ్య, యుటీయఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు వేమయ్య, జయచంద్ర రెడ్డి, బాల వెంకటేశ్వర్లు , ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎడ్ల బలప్రదర్శన ప్రారంభించిన ముత్తుముల క్రిష్ణ కిశోర్





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**

రాచర్ల మండలం సోమీదేవిపల్లి గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట 3 వార్షికోత్సవం సందర్భంగా బండ పందెం పోటీలు నిర్వహించారు వేడుకలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు గ్రామస్తులు, నాయకులు క్రిష్ణ కిశోర్ ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అర్చకులు కృష్ణ కిషోర్ రెడ్డి కి శేష వస్త్రం సమర్పించి ఆశీస్సులు అందజేశారు. మన సంస్కృతి లో భాగంగా బండ పందెం పోటీలు ప్రారంభించారు అనంతరం గ్రామస్తులు క్రిష్ణ కిశోర్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. వార్షికోత్సవంలో చైర్మన్ శ్రీశైలం వెంగళ రెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ వెంగళరెడ్డి, నాగేశ్వర రెడ్డి, తప్పెట వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , రమణ , కళ్యాణ్ రెడ్డి , సాయి , తదితర నాయకులు పాల్గొన్నారు.

# జల సంరక్షణ పనులకు విబిజి రామ్ జి కూలీలను వినియోగించాలి

## నీటి నిల్వలు పెరిగితేనే భావితరాలకు రక్షణ -డిడిఓ శ్రీనివాసరెడ్డి





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 7**

నీటి నిల్వలు పెరిగితేనే భవిష్యత్తు తరాలకు రక్షణని, తగినంత నీటి వనరులు అందేలా భూగర్భ జలాల పరిరక్షణ అత్యంత అవసరమని మండల ప్రత్యేక అధికారి కనిగిరి డిడిఓ శ్రీనివాసరెడ్డి అన్నారు మండల కేంద్రంలోని సి ఎస్ పురం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ స్థాయి ప్రత్యేక అధికారులు పిడిఓలు, ఇంజినీరింగ్ సహాయకులు, జిఐ రామ్, జిఐ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశం ను మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామీణ్ వివిజి రామ్ జి సిబ్బంది కూలీలు తక్కువగా హాజరు నమోదు కావడం పంచాయతీలు వారిగా అడిగి తెలుసుకున్నారు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు శాతం పెరిగే విధంగా బాధ్యత తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడిఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూగర్భ జలాలను పెంపొందించడం లక్ష్యంగా జల సంరక్షణకు 100 రోజుల ప్రణాళిక రూపొందించిందని, నీటిని నిల్వ చేసి భూగర్భజలాల్లోకి పంపే విధంగా గ్రామాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసి వెంటనే అమలు చేయాలని సూచించారు. జలధర, నీటి భద్రత కార్యక్రమాలను బలోపేతం చేయడానికి గ్రామస్థాయి నీటి సంఘాల ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేయాలని,ఇంకుడు గుంతలు, చెక్ డ్యాంలు, పంట కుంటలు, చెరువుల నుండి మట్టి తొలగింపు, తుంపర సేద్యం, సూక్ష్మ సేద్యం వంటి కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాలు పెంచేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు భూగర్భ జలాలు పెంచే పనులను చేయడం వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని సూచించారు ప్రస్తుతం ఏప్రిల్ నెల వరకు నిధులను గ్రామీణ విబిజి రామ్ జి కూలీలకు అందుతున్న 100 శాతం కేంద్ర ప్రభుత్వమే అందజేస్తోందని కూలీల శాతాన్ని పెంచి నిధులను వినియోగించి మండలానికి గుర్తింపు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు అయితే కొంతమంది కూలీలు ఈ కేవైసీ పూర్తిచేయకపోవడంతో వారి హాజరు నమోదు కాకపోత సమస్యగా మారిందని తెలిపారు. ఈ-కేవైసీ చేయని కూలీలను గుర్తించి, ఆధార్ కేంద్రాలకు తీసుకెళ్లి వెంటనే నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు ఉపాధి పనుల్లో వంటల మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామాల్లో ఉపాధి శాతం తక్కువగా ఉందని, కూలీలు మరింత సంఖ్యలో పనికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు వంద రోజుల ప్రణాళికలో భాగంగా భూగర్భ జలాలు పెంపొందించే పనులను గుర్తించి వేగవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీవో సుబ్బారావు, ఎంఈఓ జె ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మానందరెడ్డి, పిడిఓలు, గ్రామపంచాయతీ స్థాయి ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ సహాయకులు, గ్రామీణ్ వివిజి రామ్ జి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ్ విబిజి రామ్ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 7**

గ్రామీణ్ విబిజి రామ్ జి పనులను కూలీలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వి. ప్రతాపరెడ్డి సూచించారు. మండలంలోని కోవిలంపాడు గ్రామంలో జరుగుతున్న విబిజి రామ్ పనులను ఆయన ఏపీవో సుబ్బారావుతో కలిసి పరిశీలించారు. పనుల ప్రగతి, ఉపాధి కూలీల హాజరు, పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండడంవల్ల ఉదయం సమయానికి పనిచోటకు వచ్చి పనులు చేసుకొని మాస్టర్లు వేయించుకొని ఇంటికి వెళ్లాలని సూచించారు ఉపాధి హాజరు నమోదు కాని వారు వెంటనే ఈ-కేవైసీ చేయించుకోవాలని తెలిపారు ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన విబిజి రామ్ జి పనులు గ్రామాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ఈ అవకాశాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో నీటి నిల్వలు, భూగర్భ జలాలు, భూసారం పెంచే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనుల్లో నాణ్యత, సమయపాలన తప్పనిసరి అని కూలీలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీవో సుబ్బారావు, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ తౌఫిక్, మండల క్లస్టర్ ఇంచార్జి షేక్ రజ్జబ్ భాష, ఖలీల్, కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామీణ్ విబిజి రామ్ జి కూలీలు పాల్గొన్నారు.

# వెంకటయ్య సేవలు అభినందనీయం -ఎంఈఓ జె ప్రసాదరావు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 7**



మండల కేంద్రంలోని సి ఎస్ పురం విద్యా వనరుల కేంద్రంలో 25 ఏళ్లపాటు మెసెంజర్ గా విధులు నిర్వర్తించిన మేకల వెంకటయ్యను ఎంఈఓ జె. ప్రసాదరావు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. వెంకటయ్య క్రమశిక్షణ, సేవాభావానికి గుర్తింపుగా స్టాండ్ ఫ్యాన్ ను బహూకరించారు. సన్మాన కార్యక్రమంలో ఎంఈఓ ప్రసాదరావు, కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ వెంకటయ్య తన ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ నిజాయితీ బాధ్యతాభావంతో సేవలందించారని కొనియాడారు ప్రతిరోజూ తొలి వ్యక్తిగా కార్యాలయం తలుపులు తెరిచేది ఆయనేనని, చివరికి తలుపులు మూసేది కూడా ఆయనేనని గుర్తుచేశారు. విద్యా వనరుల కేంద్రానికి వచ్చే ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజలు పని నిమిత్తం కేంద్రానికి వచ్చినప్పుడల్లా చిరునవ్వుతో పలకరించి అందరి మన్ననలు పొందారని సహాయం కావాలంటే ముందడుగు వేయడం ఆయన సహజ లక్షణమని తెలిపారు. సంవత్సరాలు గడిచినా వెంకటయ్యలో మారని నిజాయితీ, పట్టుదల, సమయపాలన వీఆర్సి ప్రతిష్ఠను పెంచాయని ప్రశంసించారు. తన ఉద్యోగాన్ని కేవలం బాధ్యతగా కాకుండా సేవగా భావించిన వెంకటయ్య... చాలాసార్లు అదనపు పనులు చేసిన విసుగు చెందలేదని సిబ్బంది గుర్తు చేసుకున్నారు. వీఆర్సిలో పని నిమిత్తం గుర్తుకు వచ్చేది వెంకటయ్యని పలువురు ఉద్యోగులు అభిప్రాయపడ్డారు. ఎవరు చెప్పక ముందే తనంతట తానే ముందుకు వచ్చి పనులు పూర్తి చేయడం, బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించడం వెంకటయ్య ప్రత్యేకతని పలువురు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ జె ప్రసాదరావు, ఎంఐఎస్ దీప్తి, ఆపరేటర్ ప్రవీణ్, సిఆర్ఎంటీ లు సతీష్, నారాయణ, శివరామయ్య, రమణయ్య, గౌసియా బేగం, ఐఇఆర్టి వెంకట్, పిటిఐ లు సీతారామయ్య, బాలచంద్ర మోహన్, ఐఇఆర్టి ఆయా నారాయణమ్మ పాల్గొన్నారు.

# సినీ ఫక్కీలో బంగారం షాపు లూటీ







- 750 గ్రాముల బంగారం చోరి
- జీఎస్టీ అధికారులమంటూ షాపులో ప్రవేశం
- వ్యాపారికి బేడీలు వేసి హుడాయించిన దొంగలు

**పెన్ పవర్, పలాస. ఏప్రిల్ 07 :** పలాస పట్టణంలో సిని పక్కీలో జరిగిన బంగారం షాపు దోపిడీ ఘటన అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. నిత్యం రద్దీగా ఉండే కాశీబుగ్గ నడిబొడ్డున ఉన్న నిత్యానంద నగరలో మంగళవారం మధ్యాహ్నం వెంకటేశ్వర జ్యుయలరీ షాపులో సినీ పక్కిలో బంగారం షాపు లూటీ జరిగింది. షాపు యజమాని కిల్లం శెట్టి రామకృష్ణ చేతికి బేడీలు వేసి మరీ దోపిడీకి పాల్పడ్డారు దుండగులు. ప్రాథమిక సమాచారం ప్రకారం కాశీబుగ్గ బస్టాండ్ కు కోత వేటు దూరములో ఉన్న ఈ బంగారు షాపులో యజమానితో పాటు ఒకరిద్దరూ వర్కర్స్ మాత్రమే ఉంటారు ముందుగా రెక్కీ నిర్వహించిన మీదట దొంగలు 4 ద్విచక్ర వాహనాలపై 8 మంది షాపు సమీపానికి చేరుకున్నారు అందులో నలుగురు షాపులోనికి ప్రవేశించి తాము జీఎస్టీ అధికారులు మని పరిచయం చేసుకోగా మిగతా నలుగురు ద్విచక్ర వాహనాలపై బయట ఉండగా, ఆసమయంలో షాపు వద్ద కస్టమర్లు ఎవరూ లేకపోవడంతో యజమాని రామకృష్ణకు తాను కూర్చున్న కుర్చీలోనే చేతికి బేడీలు వేసి 750 గ్రాముల బంగారాన్ని తమ బ్యాగుల్లో వేసుకొని బయట ఉన్న నలుగురు కలసి బైకులపై ఉడయించారు. ఘటన జరిగిన వెంటనే షాపు యజమాని కేకలు వేయడంతో పరిసర ప్రజలు చేరుకొని సమాచారాన్ని పోలీసులకు అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సిఐ వై రామకృష్ణ తన సిబ్బంది కలసి దొంగతనం జరిగిన విదానాన్ని క్షుణ్ణంగా పరిశిలించి, వేలి ముద్రలు సేకరించారు. అనంతరం సీసీ ఫుటేజీలను పరిశీలించారు. ఈ దొంగతనం వెనుక బిహారి ముఠా ఉందని వాళ్ల ప్రమేయంతో ఇది జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం జిల్లా అంతటా జల్లెడ చేపట్టారు. అయితే నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లోనే వరుస బంగారం దొంగతనాలు చోరీ కేసులు నమోదు అవుతున్నాయి ఇటీవల శ్రీనివాసా లాడ్జి జంక్షన్ లో ఒకే సమయంలో మూడు మెడికల్ షాపులలో దొంగతనాలు జరిగాయి సీసీ ఫుటేజీలు లభించిన ఇంతవరకు దొంగల ఆచూకీ లభించలేదు దీంతో పలువురు బంగారు హోల్సేల్ వర్తకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకే సవాల్ విసిరే విధంగా దొంగల చర్యలు ఉంటున్నాయి. ఇలాంటి చర్యలు తరచూ జరుగుతున్న చోరుల ఆచూకీ లభించకపోవడం గమనార్హం.

## రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు గౌరవం

- నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి





**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :**రైతు ఫోటోతో పాటు ప్రభుత్వ రాజముద్రను కలిగి ఉన్న నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేసి రైతుల గౌరవాన్ని ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరింత పెంచారని ప్రభుత్వ విప్ ఢ కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం మండలం పెదగొత్తిలి గ్రామంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో జారీ చేసిన భూమి పాస్ పుస్తకాలను రద్దు చేసి, కూటమి ప్రభుత్వం రైతు ఫోటోతో పాటు ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్ కలిగిన నూతన పాస్ పుస్తకాలను జారీ చేయడం గర్వకారణమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భూముల రీ--సర్వే ప్రక్రియను పూర్తిచేసి, స్పష్టమైన హక్కులతో రైతులకు పాస్ పుస్తకాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే అన్నారు. తమ భూమికి తమ ఫోటోతోనే పాస్ పుస్తకాలు అందడం వల్ల రైతులకు మరింత భరోసా, గౌరవం కలిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, స్థానిక మాజీ సర్పంచ్ లోకనాథం, తహసిల్దార్ జయ, నాయకులు కడాయి, శంకర్, సుకేష్ చంద్ర పండా , ప్రదీప్, సుబ్బలక్ష్మి, మంజువాణి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రెండు తులాల కోసం వృద్ధురాలు హత్య... తమ్ముడు కొడుకే తుది ముట్టించాడు...




**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 07..**చీపురుపల్లి మండలం గొల్లల పాలెం గ్రామం నాకు చెందిన గొర్లె చిన్నప్పమ్మ (68) అనే వృద్ధురాలు ని రెండు తులాల బంగారం కోసం సొంత మేనల్లుడే హత్య చేసి ఊరు చివర్లో గల చెరువులో పాతిపెట్టిన ఘటన మంగళవారం స్థానికంగా సంచలనం రేపింది. చీపురుపల్లి డి.ఎస్.పి.ఎస్ రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శంకర్రావు ల సారాధ్యంలో ఈ సంఘటనకు సంబంధించి వివరించిన విషయాలు ఇలా ఉన్నాయి. చీపురుపల్లి మండలం గొల్లల పాలెం గ్రామానికి చెందిన వృద్ధురాలు చిన్నప్పమ్మ ఫిబ్రవరి నెల 23న ఇంటి నుండి కనబడకుండా పోయినట్లు ఆమె కుమార్తె అల్లుడు రెడ్డి పాపినాయుడులు ఫిబ్రవరి 27న చీపురుపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 23 నుండి కనబడకుండా పోయిన చిన్నప్పమ్మను బంధువుల , తెలిసిన కుటుంబాల వద్ద ఆ నెల 26 వరకు వెతక సాగారు. ఈ క్రమంలో మృతురాలు సొంత మేనల్లుడైన ఎజ్జపురపు రమణ, అదే గ్రామానికి చెందిన చందకరమన కదలికల పైన గ్రామస్తులకు అనుమానం రావడంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తును కొనసాగించారు. దర్యాప్తులో భాగంగా నిందితులను అదుపులోకి తీసుకొని పోలీసులు ప్రశ్నించగా తామే ఈ హత్యకు పాల్పడినట్లు అంగీకరించడంతో మంగళవారం నాడు నిందితులతో పాటు శవాన్ని పాతిపెట్టిన స్థలానికి పోలీస్, అధికారులు, రెవెన్యూ, క్లూస్ బృందం తో పాటు ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ పోలీస్ లేబరేటరీ సిబ్బంది కూడా సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు. బంధువుల సమక్షంలో మృతురాలని గుర్తించి హత్యా నేరముగా పరిగణించారు. పోలీసుల కథనం మేరకు ఫిబ్రవరి 23న మృతురాలిని ఇంటిలోనే సొంత మేనల్లుడైన ఎజ్జిపురపు రమణ, చందకర రమణ ఇద్దరు కలిసి మృతురాల్ని హత్య చేసి ఫ్లెక్సీల కవర్లో చుట్టి గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో గల చెరువులో పాతిపెట్టినట్లు పోలీసులు వెల్లడించారు. తమకున్న సమాచారం మేరకు ఇద్దరు నిందితులను కూడా రణస్థలం వద్ద అరెస్టు చేశామని సిఐ వివరించారు. ప్రాథమిక సమాచారం మేరకు నిందితులు దొంగిలించిన బంగారం తో పాటు, వారికి ఎవరెవరు సహకరించారు అనే అంశం పైన కూడా దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. వ్యసనాలకు అలవాటు పడి ఈ ఘాతకానికి పాల్పడినట్లు పోలీసులు వివరించారు. ఈ మేరకు సీఐ శంకర్రావు ఆధ్వర్యంలో చీపురుపల్లి ఎస్సై దామోదర్ రావు, గరివిడి ఎస్సై లోకేష్, బుధ రాయవలసి ఎస్ఐ లోకేష్, గుర్ల ఎస్ఐ నారాయణరావు, పోలీస్ సిబ్బంది స్థలానికి చేరుకొని చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డి ధర్మరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జయప్రదం చేయండి





- ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం
- ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి
- మనిషి జీవుల గూడులో ఒక భాగం
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ

**విశాఖ ఏప్రిల్ 7:(పెన్ పవర్)** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జయప్రదం చేయండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం మద్దిలపాలెం లో ఉన్న అక్షర ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రధానంగా ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం, అదే ఆహారం భుజించడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంతే కాక రసాయనాల కాలుష్యం వల్ల అంతరించి పోతున్న మన రైతు నేస్తాలైన కప్పులు, పీతలు, బీ ఈటర్స్, కత్తెర పిట్టలు, పాలెం పిట్టలు ఇలా అనేక రకాల జీవులను కాపాడుకున్న వారమవుతామని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించితే అందరి ఆరోగ్యం కాడగలుతామనీ, సమస్త జీవరాశినీ జివించేందు ఉపకరిస్తుంది అని వివరించారు. మనిషి జీవుల గూడు నేయలేదు అని, భూమి మీద ఉన్న జీవుల గూడు లో ఒక భాగం అనే అంశం గుర్తుంచుకోవాలి అని కోరారు. అందుకే మనం ఆరోగ్యంగా ఉందాం, సమస్త జీవరాశినీ జివించేందు ఉపకరించే కార్యక్రమాలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీ భావన విద్యా నికేతన్ కరస్పాండెంట్ షణ్ముఖ కుమార్, అక్షర ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థ టీచింగ్ ఫ్యాకల్టీ వెంకటేష్, రత్నం, గ్రీన్ క్లైమేట్ టీం సమన్వయకర్త లు జె రాజేశ్వరి, ఐ కృష్ణ కుమారి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రమైన ఆంధ్ర కోసం శక్తివంతమైన అడుగు

- విశాఖ దక్షిణలో సానిటేషన్ వర్కర్స్‌కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం





**విశాఖ దక్షిణ ఏప్రిల్ 7:(పెన్ పవర్)** విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని 27 మరియు 29 వార్డుల్లో సానిటేషన్ వర్కర్స్ కోసం కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ అధికారుల ఆహ్వానం మేరకు రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బుచ్చ రాము రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సానిటరీ వర్కర్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి విధి నిర్వహణలో పాటించాల్సిన నియమాలు మరియు మెరుగైన పనితీరు కోసం అవసరమైన మార్గదర్శకాలను ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో 27వ వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు , 29వ వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ రాజు , అలాగే నెల్లి కనకరాజు, గుజ్జి గణేష్, ఎస్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూమి హక్కులపై చర్చలు రేకెత్తిస్తున్న



ల్యాండ్ టైటలింగ్ చట్టం గంటా విమర్శలు

**బిమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 07. :** రైతుల భూమి హక్కులపై స్పష్టత తీసుకురావా లనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త విధా నాలపై రాజకీయ వాదోపవాదాలు కొనసాగుతు న్నాయి. ఈ నేపథ్యంలో భీమిలి ఎమ్మెల్యే ల్యాం డ్ టైటలింగ్ చట్టంపై విమర్శలు గుప్పించారు. ఆనందపురం మండలం మామిడిలోవ పంచా యతీలో మంగళవారం నిర్వహించిన కార్యక్ర మంలో నవీకరించిన పట్టాదార్ పాస్ పుస్తకాల ను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా భూమి హద్దులు సహా పూర్తి వివరాలు అందించే విధంగా పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. తప్పులులేని పాస్ పుస్తకాలను ప్రతి నెలా భూ యజమానులకు అందిస్తున్నామని చెప్పారు.అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ల్యాండ్ టైటలింగ్ చట్టం రైతుల్లో ఆందోళన కలిగించిం దని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయాల వల్ల రైతులు భూమి హక్కుల విషయంలో అనిశ్చితికి గురయ్యారని పేర్కొన్నారు.పట్టాదార్ పాస్ బుక్స్ మరియు సర్వే రాళ్లపై ఫోటోలు ముద్రించేందుకు సుమా రు రూ.700 కోట్ల వ్యయం చేయడం అనవసర మని ఆయన అభిప్రాయపడ్డారు. అదే నిధుల తో రెండు మెడికల్ కాలేజీలు, పది హైస్కూల్స్ నిర్మించవచ్చని తెలిపారు. పూర్వీకుల నుంచి వచ్చిన భూమి పత్రాలు రైతులకు ఎంతో భావో ద్వేగంతో కూడుకున్నవని, వాటిపై చేసిన మా ర్పులు రైతుల మనోభావాలను దెబ్బతీశాయని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన వ్యాఖ్యా నిస్తూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పుడు భారీ అప్పులు ఉన్నాయని, అయిన ప్పటికీ ప్రస్తుతం ఉద్యోగులకు సమయానికి జీ తాలు చెల్లిస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తు న్నామని చెప్పారు.బోని, ముచ్చర్ల, శిర్లపాలెం గ్రామాల్లో ఇనాం భూముల సమస్య పరిష్కారా నికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్. సూరిబాబు, ఎంపీడీఓ జానకి, జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, స్థానిక నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పోలమాంబ అమ్మవారిని దర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 07 :**విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనస భ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మరియు ఆయన సతీమణి పద్మజ దంపతులు శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన వారు సంప్రదాయం ప్రకారం చీర, సారె, పసుపు, కుం కుమలను సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు.ఈ సందర్భంగా ఆలయ అంతరాలయం లో అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ ఈవో రాజ్ గోపాల్ రెడ్డి వారు ఎమ్మెల్యే దంపతులకు అమ్మవారి చిత్ర పటం, ప్రసాదాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలమాంబ అమ్మవారి కృపతో భక్తుల కోరికలు నెరవేరుతాయని విశ్వాసం వ్య క్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బం ది, అర్చకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 6 మేకలు మృతి..


**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్ 07 పెన్ పవర్.**మండలంలో నెల్లికిక్కువ పంచాయతీ జోగిపురం గ్రామం మంగళవారం సాయంత్రం రైతు జీలకర్ర సాల్ట్.మేకలు పిడుగుపాటుకు మృతి చెందాయి.సాల్తీ తెలిపిన సమాచారం మేర రోజు లాగానే మేకలను మేపెందుకు బయటకు తీసుకువెళ్లాలని ఆ క్రమంలో సుమారుగా మూడు గంటల ప్రాంతంలో ఆకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో వర్షం రావడంతో అక్కడే ఇరుక్కుపోయన్నారు. ఆ సమయంలోనే పెద్ద శబ్దంతో మేకల మీద పిడుగు పడిందని దాంతో ఆరు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయని ఆయన తెలిపారు అదృష్ట సాతు తనకి ఏమీ కాలేదని తెలిపారు.





# రాయలసీమలో ఫ్యాన్ కు ఉక్కపోత

**కర్నూలు, ఏప్రిల్ 7, పెన్ పవర్:**
వైసీపీ అధికారంలో లేదు. అందరూ కలసి కట్టుగా పార్టీని బలోపేతం చేయాల్సిన సమయం. అయితే రాయలసీమ నేతలు మాత్రం ఒకరినొకరు తిట్టుకుంటూ పార్టీ పరువును నడి బజారున పడేస్తున్నారు. పార్టీ హైకమాండ్ కూడా పెద్దగా పట్టించుకోకపోవడంతో మరింత సీమ వైసీపీ నేతలు రెచ్చిపోతున్నారు. రాయలసీమ వైసీపీలో నేతల మధ్య అంతర్గత విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. ముఖ్యంగా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో గ్రూపు రాజకీయాలు, టికెట్ల పంచాయితీలు పార్టీని ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. పార్టీ అధినేత వైఎస్ జగన్ మాత్రం సీమ నేతల చిందులను చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.ఎమ్మిగనూరులో చెన్నకేశవరెడ్డి, బుట్టా రేణుక వర్గాల మధ్య విభేదాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. ఇరు వర్గాలు వేర్వేరుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిం చుకుంటున్నాయి. ఎమ్మిగనూరులో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కుటుంబానికి, మాజీ ఎంపీ బుట్టా రేణుక వర్గానికి మధ్య తీవ్ర ఘర్షణ నడుస్తోంది. కేడర్ రెండు వర్గాలుగా చీలిపోయింది. సింగనమలలో వర్గపోరు, కదిరిలో నేతల ఘర్షణలు తరచుగా రోడ్డెక్కుతున్నాయి. సింగనమల నియోజకవర్గంలో వైసీపీ నేతల అంతర్గత పోరుబహిరంగంగా బయటపడుతోంది. కదిరి నియోజకవర్గంలో వైసీపీ నేతలు చెప్పులతో కొట్టుకునే స్థాయికి విభేదాలు తీవ్రమయ్యాయి.ఇక అనంతపురం జిల్లాలోని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రా మిరెడ్డిల మధ్య విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వాళ్లను వెంటేసుకుని తిరుగుతున్నారంటూ తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఒకసారి పార్టీ మారిన వారిని పార్టీలోకి తీసుకుంటే చెప్పుతో కొడతానంటూ కేతిరెడ్డి మండిపడ్డారు. ఇలా నేతల మధ్య ర్గ విభేదాలు రాబోయే కాలంలో పార్టీ బలాన్ని తగ్గిస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నేతల మధ్య సమన్వయం లేకపోవడం, ఆధిపత్య పోరు స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర రాజకీయ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతుంది.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్

**విజయవాడ, ఏప్రిల్ 7, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. రాష్ట్రపతి ఆమోదం నేపథ్యంలో కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సబ్ సెక్షన్ -2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2024 జూన్ 2 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపింది.ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. పార్లమెంట్ ఆమోదం అనంతరం అమరావతి బిల్లు రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. ఈ బిల్లును పరిశీలించిన అనంతరం.. న్యాయ నిపుణులతో సంప్రదింపుల తర్వాత రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సబ్ సెక్షన్ 2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం జూన్ 2, 2024 నుంచి ఏపీ రాజధానిగా అమరావతిని పేర్కొన్నారు.ఏపీ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లును కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా.. ఉభయసభలు ఆమోదం తెలిపాయి. సుమారు ఐదు గంటలు లోక్‌సభ, రాజ్యసభల్లో అమరావతి బిల్లుపై చర్చ జరిగింది. అనంతరం ఎలాంటి సవరణలు ప్రతిపాదించకుండానే అమరావతికి బిల్లుకు లోక్ సభ, రాజ్యసభలు ఆమోదం తెలిపాయి. దీంతో లోక్‌సభ సచివాలయం అమరావతి బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపించగా.. రాష్ట్రపతి సోమవారం రోజున అమరావతి బిల్లుకు ఆమోద ముద్ర వేశారు. దీంతో అమరావతి బిల్లు చట్టరూపం దాల్చింది.

## రాజమండ్రిలో భారీ ఈవెంట్

**రాజమండ్రి, ఏప్రిల్ 7, పెన్ పవర్:** ఆంధ్రుల సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం ప్రపంచ స్థాయి భారీ ఈవెంట్ కు వెల్కమ్ చెబుతోంది. ఈ బోట్ రేసింగ్ లాంచ్ ఈవెంట్ రాజమండ్రి లో జరుగుతుంది. మే నెలలో మూడు రోజుల పాటు గోదావరి లో ఈ బోట్ రేసింగ్ జరగబోతోంది. డ్రాగన్ బోట్ లీగ్ పేరుతో జరిగే బోట్ రేసింగ్ ఈవెంట్ ఇండియా లో జరగడం ఇదే తొలిసారి. ఏకంగా 25 దేశాల నుండి 1200మందికి పైగా క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.డ్రాగన్ బోట్ రేసింగ్ అనేది చైనా ప్రాచీన పడవ పోటీల క్రీడ. లయ బద్ధంగా మూగే డప్పు శబ్దాల కనుగుణంగా వేగంగా వెళ్లే పడవ పోటీలు ఇవి. మనదేశం లోనూ కేరళ, ఆత్రేయపురం ప్రాంతాల్లో ఇలాంటి పోటీలే జరుగుతూ ఉన్నా ఇంత భారీ స్థాయిలో మనదేశం లో జరగడం మాత్రం ఇదే తొలిసారి.రాజమండ్రిని సాంస్కృతికపరంగా ఇప్పటికే ఆంధ్రులు రాజధానిగా భావిస్తారు. దానిని టూరిజం ఈవెంట్ల పరంగా కూడా పూర్తిస్థాయిలో డెవలప్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ లో చాలా ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నారు. వచ్చే ఏడాది జరిగే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని వేగంగా అభివృద్ధి పనులు కూడా చేస్తున్నారు. వాటికి డ్రాగన్ బోట్ రేసింగ్ లాంటి ఈవెంట్లు మరింత సహాయం చేస్తాయని నిర్వాహకులు చెప్తున్నారు.డ్రాగన్ బోట్ రేసింగ్ 2026 " లోగో, షెడ్యూల్, డ్రెస్ కోడ్ రాజమండ్రి మీూూ ఆదిరెడ్డి శ్రీనివాస్ సమక్షంలో రిలీజ్ చెయ్యబోతున్నారుఈ ఇంటర్నేషనల్ డ్రాగన్ బోట్ రేసింగ్ -2026) లో 25 దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనబోతుండగా ఇప్పటికే 12కు పైగా దేశాలు కన్ఫర్మ్ అయ్యాయి. మెన్, విమెన్, మిక్సడ్ కేటగిరీల్లో ఈ పోటీలు జరుగుతాయి. ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు మే 30 నుండి మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయని తెలుస్తోంది. పూర్తి వివరాలు మంగళవారం ఉదయం తెలియజేస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.

## లోకం మాధవి తీరు అంతంతే

**విజయనగరం, ఏప్రిల్ 7, పెన్ పవర్:** నెలిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి పై టీడీపీ నేతలు గుర్రుగా ఉన్నారు. గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా నెలిమర్ల స్థానాన్ని టీడీపీ దక్కించుకుంది. లోకం మాధవి జనసేనలోనే కాదు.. ఏపీలోని మహిళ ఎమ్మెల్యేల్లో అత్యంత ధనవంతుల్లో ఒకరు. ఆమె ఆస్తులు వందల కోట్లు ఉంటాయి. గత ఎన్నికల్లో జనసేన నుంచి పోటీ చేసిన లోకం మాధవి గెలుపొందారు. అయితే జనసేన ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత స్థానిక టీడీపీ నాయకత్వంతో ఆమెకు కుదరడం లేదు. అనేక విషయాల్లో లోకం మాధవికి, టీడీపీ స్థానిక నేతలకు మధ్య పొసగడం లేదు.లోకం మాధవి తమను పట్టించుకోవడం లేదని టీడీపీ నేతలు ఇప్పటికే పలు సార్లు తమ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టు పనులు, నామినేటెడ్ పోస్టుల విషయంలో టీడీపీ నేతలను పట్టించుకోవడం లేదన్నది వారి ప్రధాన ఆరోపణ. అలాగే సంక్షేమ పథకాలు, పనుల ప్రారంభోత్సవాల్లోనూ తమకు ఆహ్వానం ఇవ్వడం లేదని వారు చెబుతున్నారు. తమకు ప్రాధాన్యం ఇవ్వకుండా లోకం మాధవి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తాము గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడి గెలిపించిన సంగతిని మర్చిపోతే ఎలా అని డీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.ఎమ్మెల్యే భర్త వ్యవహార శైలి కూడా తమకు ఇబ్బందికరంగా మారిందని లోకం మాధవి చెప్పారు. లోకం మాధవి మాత్రం తనకు టీడీపీ నేతలు సహకరించడం లేదని, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో వారు పెత్తనం చేసేందుకు ప్రయత్నిస్తునారని, అధికారులతో మాట్లాడుకుంటూ తనకు సమాచారం ఇవ్వకుండా పనులు చక్కబెట్టుకుంటున్నారని లోకం మాధవి ఆరోపి?తున్నారు. లోకం మాధవి హాజరయ్యే సమావేశాలకు నెలిమర్ల టీడీపీ నేతలు హాజరు కావడం లేదు. దీంతో నెలిమర్ల కూటమి పర్ష?టీల మధ్య విభేదాలు మరింత ముదిరినట్లియింది. ఇరు పార్టీల నాయకత్వం దీనిపై జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

## స్కూల్స్ దగ్గరకు స్వచ్ఛ రథాలు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 7, పెన్ పవర్:** గ్రామాల్లో పరిశుభ్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ రథాలను ఏర్పాటు చేస్తోంది. వీటి ద్వారా పనికిరాని వస్తువులను సేకరిస్తూ.. వాటికి బదులుగా నగదు, నిత్యావసర వస్తువులు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారులు మరో నిర్ణయం తీసుకున్నారు. ఈ స్వచ్ఛ రథాలను ఇళ్ల వద్దకే కాకుండా పాఠశాలల వద్దకు కూడా పంపిస్తున్నారు. విద్యార్థుల నుంచి పనికిరాని వస్తువులను సేకరించి.. అందుకు బదులుగా వారికి అవసరమైన అట్టలు, పుస్తకాలు, పెన్నులు అందిస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ విధానం అమలు చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్ర వాతావరణం నెలకొల్పే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ రథాలను తీసుకువచ్చింది. ఈ స్వచ్ఛ రథాలు ప్రతి వారం గ్రామాల్లోకి వెళ్తూ.. ఇంటింటి నుంచి చెత్త, పనికిరాని వస్తువులను సేకరిస్తూ ఉంటాయి. అందుకు బదులుగా ఉచితంగా నిత్యావసర సరుకులు అందిస్తుంటారు. ఈ స్వచ్ఛ రథం కాన్సెప్ట్‌ను కొన్నిచోట్ల ప్రయోగాత్మకంగా పరిశీలించగా.. మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు చాలా చోట్ల స్వచ్ఛ రథాలను ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా పాఠశాలల వద్దకు కూడా స్వచ్ఛ రథాలను తీసుకువస్తున్నారు.అనకాపల్లి జిల్లాలో ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభమైంది. వారంలో ప్రతి గురువారం పాఠశాలలను సందర్శిస్తున్న స్వచ్ఛ రథాల సిబ్బంది.. విద్యార్థులు తెచ్చిన పనికిరాని వస్తువులను సేకరించి, వాటి విలువను లెక్క గట్టి.. అందుకు బదులుగా పెన్నులు, పుస్తకాలు, అట్టలు అందిస్తున్నారు. ఇళ్లలోని పనికి రాని వస్తువులను తీసుకుంటున్న స్వచ్ఛ రథం సిబ్బంది.. వాటికి బదులుగా గ్రామస్థులకు నిత్యావసర సరుకులు అందిస్తున్నారు. అలాగే ఇప్పుడు గురువారం రోజున పాఠశాలల వద్దకు వెళ్లి.. స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థుల వద్ద నుంచి ప్లాస్టిక్ వస్తువులు, లోహపు వస్తువులను స్వీకరించి.. మార్కెట్ ధరకు అనుగుణంగా నగదు లేదా అవసరమైన సరుకులు అందిస్తున్నారు. అలాగే విద్యార్థులకు అవసరమైన అట్టలు, పెన్నులు, పుస్తకాలు అందిస్తున్నారు.మరోవైపు స్వచ్ఛ రథం సిబ్బంది కేజీ ఇనుముకు రూ.20, పాత పేపర్లకు రూ.15, పుస్తకాలు, అట్టపెట్టెలకు రూ.10, కేజీ ప్లాస్టిక్ సీసాలు రూ.20, అల్యూమినియం వస్తువులు అయితే రూ.120 చొప్పున చెల్లిస్తున్నారు. వీటికి బదులుగా కొబ్బరి నూనె, సబ్బులు, ఉల్లిపాయలు, గోధుమ పిండి, కందిపప్పు వంటి నిత్యావసర సరకులు అందిస్తున్నారు. సరకులు అవసరం లేని వారికి నగదు అందిస్తున్నారు.మరో వైపు పాఠశాలల్లో ఎక్కువగా పొడి చెత్త ఉత్పన్నం అవుతోంది. దీని వలన పర్యావరణానికి ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో స్కూళ్ల వద్దకు కూడా స్వచ్ఛ రథాలను తీసుకువస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగానూ ఈ విధానాన్ని అమలు చేసే ఆలోచనలో అధికారులు ఉన్నారు.

# ఆగమ్యగోచరంగా ఆర్థిక భవిష్యత్తు

**విజయవాడ, ఏప్రిల్ 7, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాగ్ వెల్లడించిన గణాంకాలు కేవలం అంకెలు రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు హెచ్చరికలు అని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. ప్రభుత్వం ఆదాయ వ్యయాల మధ్య సమతుల్యత పాటించడంలో విఫలమవడమే కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాలను పక్కన పెట్టి కేవలం తాత్కాలిక అవసరాల కోసమే ప్రాధాన్యత ఇస్తోందని. తెచ్చిన అప్పుల్లో సింహభాగం అనుత్పాదక వ్యయానికే ఖర్చు చేస్తూ, సంపద సృష్టిని పూర్తిగా గాలికొదిలేయడం రాష్ట్ర ఆర్థిక పునాదులను బలహీనపరుస్తోందని అంటున్నారు. ఏ రాష్ట్రానికైనా ఆర్థిక స్థిరత్వం రావాలంటే తెచ్చిన అప్పులను ఆస్తుల కల్పన కోసం వినియోగించాలి. రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే భవిష్యత్తులో కొత్త ఆదాయ వనరులు పుట్టుకొస్తాయి. కానీ ఏపీ ప్రభుత్వం తెచ్చిన అప్పుల్లో కేవలం 24 శాతం మాత్రమే ఇలాంటి అభివృద్ధి పనులకు వెచ్చిస్తోంది. మిగిలిన 75 శాతం పైగా నిధులు కేవలం పాత అప్పుల వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి. దీనివల్ల రాష్ట్రం అప్పు తెచ్చి పాత అప్పు కట్టే ప్రమాదకరమైన డెట్ ట్రాప్ లో చిక్కుకుంటోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ లోపించడం వల్ల రెవెన్యూ లోటు గణనీయంగా పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య బాధ్యత , బడ్జెట్ నిర్వహణ చట్టం నిర్దేశించిన 2.7 శాతం లక్ష్యాన్ని దాటి రెవెన్యూ లోటు 3.75 శాతానికి చేరుకుంది. ప్రభుత్వం తన సొంత అవసరాల కోసం ఆదాయాన్ని సమకూర్చుకోలేక నిరంతరం రుణాల వైపు మొగ్గు చూపుతోంది. గత రెండేళ్లలోనే సుమారు 3.20 లక్షల కోట్ల రూపాయల కొత్త అప్పులు చేయడం ద్వారా రాష్ట్రం గత ఐదేళ్ల అప్పుల రికార్డులను సమం చేసింది. ఇది ఖజానాపై మోయలేని భారాన్ని పెంచుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తన రోజువారీ ఖర్చుల కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న ఓవర్‌డ్రాఫ్ట్ మరియు వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులపైనే పూర్తిగా ఆధారపడుతోంది.



2024-25 సంవత్సరంలో కేవలం ఎనిమిది రోజులు తప్ప, మిగిలిన అన్ని రోజులు ప్రభుత్వం అడ్వాన్సుల ద్వారానే నిధులను సేకరించింది. ఏడాది కాలంలో సుమారు 1.72 లక్షల కోట్ల రూపాయలను ఈ రూపంలో తీసుకోవడం ఆర్థిక సంక్షోభ తీవ్రతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇలా తీసుకున్న నిధులకు అదనంగా వందల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సి రావడం వల్ల రాష్ట్రం అప్పుల చక్రబంధంలో చిక్కుకుంటోంది.సంపద సృష్టి విషయంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం రాబోయే తరాలపై మోయలేని భారాన్ని మోపుతోందని అంటున్నారు. సొంత పన్ను ఆదాయం పెంచుకునే దిశగా పారిశ్రామికీకరణ , వాణిజ్య అభివృద్ధిపై దృష్టి సారించకుండా, కేవలం అప్పుల మీద అప్పులు చేసుకుంటూ పోవడం ఆత్మాహుతి సదృశమే అవుతుంది. ద్రవ్యలోటు కేంద్రం విధించిన 4 శాతం పరిమితిని దాటి 5.1 శాతానికి చేరడం అంటే, రాష్ట్రం తన ఆర్థిక స్వయంప్రతిపత్తిని కోల్పోవడానికి సిద్ధపడటమేనని చెబుతున్నారు. ప్రభుత్వం కేవలం సంక్షేమ మంత్రాన్నే నమ్ముకోకుండా, సంపద సృష్టించే మార్గాల వైపు అడుగులు వేయాలి. ఆదాయం లేని ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుప్పకూలుస్తుందని.. అనుత్పాదక వ్యయాన్ని కఠినంగా తగ్గించుకుని, పెట్టుబడి వ్యయాన్ని పెంచినప్పుడే రాష్ట్రం గడ్డు పరిస్థితుల నుంచి గట్టెక్కుతుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు.

# ఏపీ మీదుగా మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు




**కర్నూలు ఏప్రిల్ 7, పెన్ పవర్:**
ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీ మీదుగా మూడు హైస్పీడ్ రైల్వే కారిడార్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా బెంగళూరు చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్ తిరుపతి, నాయుడుపేట మీదుగా వెళ్లేందుకు కేంద్రం ఓకే చెప్పింది. ఈ కనెక్టవిటీతో అమరావతికి రెండో హైస్పీడ్ కారిడార్ లింక్ కానుంది. సీఎం చంద్రబాబు రిక్వెస్ట్ మేరకు కేంద్రం ఈ ఎలైన్‌మెంట్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రెండు హైస్పీడ్ రైల్ కారిడార్లకు కనెక్ట్ కానుంది. వాస్తవానికి ఏపీ మీదుగా మూడు కారిడార్లు వెళుతుండగా.. రెండు కారిడార్లు అమరావతితో లింక్ కాబోతున్నాయి. హైదరాబాద్-చెన్నై కారిడార్‌ను ఇప్పటికే అమరావతితో కనెక్ట్ చేయాలని కేంద్రం నిర్ణయించగా.. తాజాగా మైసూరు-చెన్నై కారిడార్ విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాజాగా బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్‌ను చిత్తూరు నుంచి తిరుపతి మీదుగా నాయుడుపేటకు లింకు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు వినతతితో ఈ ప్రతిపాదనకు కేంద్రం ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.ఇప్పటికే హైదరాబాద్ టు చెన్నై కారిడార్ అమరావతి మీదుగా గుంటూరు, చీరాల, ఒంగోలు, నెల్లూరు, నాయుడుపేట, శ్రీసిటీ మీదుగా చెన్నైకి ఏర్పాటు కానుంది. తాజా ప్రతిపాదనల ప్రకారం నాయుడుపేట, తిరుపతి, చిత్తూరు, బంగారుపాళ్యం, బెంగళూరు, మాండ్య మీదుగా మైసూరుకు రెండో కారిడార్ అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రతో పాటుగా తమిళనాడు, కర్ణాటకలకు ఉపయోగపడేలా హైస్పీడ్ కారిడార్లను కేంద్రం ప్లాన్ చేసింది. వీటిలో హైదరాబాద్ టు చెన్నై, హైదరాబాద్ టు బెంగళూరు, బెంగళూరు-చెన్నై కారిడార్లు ఉన్నాయి. అయితే ఈ కారిడార్లలో తిరుపతిని చేర్చలేదు.బెంగళూరు-చెన్నై కారిడార్‌ను చిత్తూరు, తిరుపతి మీదుగా నాయుడుపేటకు కనెక్ట్ చేయలని చంద్రబాబు నాయుడు కేంద్రానికి ప్రతిపాదించారు. హైదరాబాద్-చెన్నై కారిడార్ ఎలైన్‌మెంట్‌లో ఇప్పటికే అమరావతిని కనెక్ట్ చేయగా.. తాజా ప్రతిపాదనలతో అమరావతికి, చెన్నై, బెంగళూరుతోపాటు మైసూరుతోనూ హైస్పీడ్ రైలు కనెక్టివిటీ ఏర్పడుతుంది. దీనికి సంబంధించి, వచ్చే ఏడాది నాటికి డీపీఆర్ రూపొందించాలని భావిస్తున్నారు. హైదరాబాద్-చెన్నై ఎలైన్‌మెంట్‌ను రైల్వేశాఖ ఏపీలో అమరావతి మీదుగా ప్రతిపాదించింది. హైదరాబాద్-బెంగళూరు మార్గం రాయలసీమ ప్రాంతం మీదుగా వెళుతోంది. మరో హైస్పీడ్ కారిడార్ బెంగళూరు-చెన్నై మధ్య ప్లాన్ చేసింది. అయితే ఈ అంశాలపై క్లారిటీ రావాల్సి ఉంది.హైదరాబాద్-బెంగళూరు కారిడార్ ఏపీలోని కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా వెళుతుంది. చెన్నై-బెంగళూరు మధ్య కారిడార్ ఏపీలోని చిత్తూరు జిల్లా మీదుగా వెళ్లేలా గతంలో ప్లాన్ చేశారు. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం రిక్వెస్ట్‌తో తిరుపతి, నాయుడపేటను కూడా ఈ అలైన్‌మట?ం చేర్చారు. హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల మీదుగా వెళుతుంది.

## బీసీసీఐ తప్పుడు నిర్ణయాలు.. ఏడాదికి రూ. 2400 కోట్ల నష్టం.. క్రికెట్ బోర్డుపై మోడీ ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) నిర్వహణపై మరోసారి పెద్ద ఎత్తున చర్చ చెలరేగింది. బీసీసీఐ విధానాలపై ఐపీఎల్ వ్యవస్థాపకుడు లలిత్ మోడీ తీవ్రంగా మండిపడ్డారు. బీసీసీఐ తీసుకున్న నిర్ణయాలతో ఏడాదికి రూ.2400 కోట్ల వరకు ఈ లీగ్ కి నష్టం వాటిల్లుతోందని ఆయన చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ప్రస్తుతం లీగ్‌లో 10 టీమ్స్ ఉన్నప్పటికీ కేవలం 74 మ్యాచ్‌లతోనే టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. అసలు ఈ ఫార్మాట్ ప్రకారం ప్రతి జట్టు ఒకే ప్రత్యర్థితో రెండేసి మ్యాచ్‌లు ఆడితే లీగ్ దశలోనే 90 మ్యాచ్‌లు, ప్లే ఆఫ్స్ కలిపి మొత్తం 94 మ్యాచ్‌లు జరగాల్సి ఉందని లలిత్ మోడీ పేర్కొన్నారు.

కొద్ది కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన టీ20 లీగ్ గా ఐపీఎల్ చరిత్ర నెలకొల్పింది. ఇటీవలే ఈ టోర్నీ ప్రసార హక్కులు ఏకంగా రూ.48,390 కోట్లకు అమ్ముడుపోవడంతో పాటు ఈ సీజన్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలు భారీ మొత్తానికి అమ్ముడైయ్యాయి. ఈ విషయంపై కూడా ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మాట్లాడుతూ.. ఒక్కో మ్యాచ్‌కు మీడియా హక్కులతో భారీ ఆదాయం ఆర్జిస్తుంది.. హోంగ్రౌండ్ తో పాటు బయటి స్టేడియాల్లో కూడా మ్యాచ్‌లు జరిగే విధానం అమలు చేస్తే అదనంగా వేల కోట్లు బీసీసీఐ అకౌంట్లో చేరేవి.. ఆ ఆదాయంలో సగం ఐపీఎల్ ఫ్రాంచైజీలకు వెళ్తుంది. దాంతో టీమ్స్ వ్యాల్యూ కూడా మరింత పెరుగుతుందని లలిత్ మోడీ వెల్లడించారు.

ఇటీవల ఆర్సీబీ, రాజస్థాన్ జట్లు భారీ ధరకు అమ్ముడుపోవడం నాకు సంతోషంగా ఉంది.. కానీ టీమ్స్ కి హామీ ఇచ్చిన ఫార్మాట్‌ను అమలు చేయకపోవడం వాణిజ్య ఒప్పందానికి విరుద్ధమని లలిత్ మోడీ తెలిపారు. ఐపీఎల్ ప్రారంభమైన తొలినాళ్లలో 8 జట్లు మాత్రమే ఉండగా..

ప్రతి టీమ్ హౌంగ్రౌండ్ తో పాటు ఇరత స్టేడియాల్లో ఒకే ప్రత్యర్థితో రెండు మ్యాచ్‌లు తప్పనిసరిగా ఆడుతుండేవి.. కానీ ఇప్పుడు లీగ్‌లో 10 జట్లు ఉన్నాయి. తప్పకుండా 94 మ్యాచులు జరగాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 74 మ్యాచులు మాత్రమే జరుగుతున్నాయి.. తగ్గిన 20 మ్యాచుల వలన ఒక్కో మ్యాచ్ కి వచ్చే రూ. 118 కోట్ల మీడియా రైట్స్ ఆదాయం పోతుంది.. ఫ్రాంచైజీలు కూడా రూ. 120 కోట్ల చొప్పు నష్టపోతున్నారని ఐపీఎల్ వ్యవస్థాపకుడు లలిత్ మోడీ చెప్పుకొచ్చారు.

## ఒక్క ఛాన్స్ అంటున్న సచిన్ టెండుల్కర్ కొడుకు.. వాటర్ బాయ్ డ్యూటీ ఇచ్చిన లక్నో..







**హైదరాబాద్ పెన్ పవర్:** గత ఐదేళ్ల పాటు ముంబై ఇండియన్స్‌లో కొనసాగిన అర్జున్ టెండుల్కర్ గత ఏడాది జరిగిన వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ట్రేడ్ అయ్యారు. రిషబ్ పంత్ నాయకత్వంలోని లక్నో జట్టు ఇప్పటి వరకు రెండు మ్యాచ్‌లు ఆడినప్పటికీ, సచిన్ కొడుకుకు ఇంకా తుది జట్టులో అవకాశం మాత్రం దక్కలేదు. ఏప్రిల్ 5వ తేదీన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ా=ఎ) తో జరిగిన మ్యాచ్‌లో అర్జున్ 'వాటర్ బాయ్'గా సేవలు అందిస్తుండగా తీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బౌండరీ లైన్ దగ్గర అభిమానులు తన పేరును పిలుస్తుంటే, అతడు హుందాగా తన బాధ్యతను నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది.


**అర్జున్ టెండూల్కర్ ఐపీఎల్ రికార్డులు:**

అర్జున్ టెండూల్కర్ ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 5 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మ్యాచ్‌లలో మొత్తం 3 వికెట్లు తీసుకున్నాడు. ఇవన్నీ ముంబై ఇండియన్స్ తరఫున ఆడినప్పుడే వచ్చాయి. 2023 సీజన్‌లో ఆయన ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో అర్జున్ గోవా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**వ్యక్తిగత జీవితం:**

గత నెలలో అర్జున్ టెండూల్కర్ సానియా చందోక్ను వివాహం చేసుకున్నారు. గ్రావిస్ గ్రూప్ ఛైర్మన్ రవి ఘై మనవరాలైన సానియా, టెండూల్కర్ కుటుంబానికి, ముఖ్యంగా అర్జున్ సోదరి సారాకు క్లోజ్ ఫ్రెండ్. ఈ వివాహ వేడుకకు భారత క్రికెట్ దిగ్గజాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాగా, మైదానంలో అవకాశం కోసం ఎదురు చూస్తున్న అర్జున్, తన వ్యక్తిగత జీవితంలో మాత్రం సంతోషంగా ముందడుగు వేశారు. త్వరలోనే ఆయన లక్నో జెర్సీలో డెబ్యూ చేయాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు.

# గౌహతిలో భారీ వర్షం... రాజస్థాన్ రాయల్స్, ముంబై మ్యాచ్ ఆలస్యం




గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారింది. మంగళవారం మధ్యాహ్నం నుంచి నగరంలో సుమారు మూడు గంటల పాటు భారీ వర్షం కురవడంతో, బర్సపరాలోని అస్సాం క్రికెట్ అసోసియేషన్ స్టేడియాన్ని సిబ్బంది కవర్లతో పూర్తిగా కప్పి ఉంచారు.

షెడ్యూల్ ప్రకారం రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉండగా, వర్షం కారణంగా టాస్ కూడా వేయలేదు. వర్షం తగ్గుముఖం పట్టడంతో గ్రౌండ్ సిబ్బంది మైదానాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. సూపర్ సాపర్ల సహాయంతో ఔట్‌ఫీల్డ్‌లోని నీటిని తొలగిస్తున్నారు. త్వరలోనే అంపైర్లు మైదానాన్ని పరిశీలించి టాస్‌పై నిర్ణయం తీసుకోనున్నారు. రాత్రి 8:30 గంటల లోపు ఆట మొదలైతే ఓవర్ల కోత ఉండదని నిర్వాహకులు తెలిపారు.ఈ సీజన్‌లో గౌహతిలో రాజస్థాన్‌కు ఇది రెండో 'హోమ్' మ్యాచ్. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ గెలిచి మంచి ఊపు మీదుంది. మరోవైపు, ముంబై ఇండియన్స్ ఒక మ్యాచ్ గెలిచి, మరొకటి ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో గెలిచి తిరిగి విజయాల బాట పట్టాలని చూస్తోంది.ఈ మ్యాచ్‌లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, రాజస్థాన్ యువ సంచలనం 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మధ్య పోరుపై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐపీఎల్ లో ఇప్పటికే ఒక సెంచరీ, 30 సిక్సర్లు బాదిన ఈ బీహార్ కుర్రాడు.. బుమ్రా బౌలింగ్‌ను ఎలా ఎదుర్కొంటాడో చూడాలని అందరూ భావిస్తున్నారు. అయితే, ప్రస్తుతానికి వర్షం ఈ ఆసక్తికరమైన పోరుకు అడ్డుగా నిలిచింది.

# హిట్‌మెషీన్‌ని బాగా కష్టపెట్టిన సినిమాలివా?







కొంత మంది కెరీర్‌లో ఎన్ని చేసినా కష్టతరమైనవి కొన్ని ఉంటుంటాయి. అలాంటి కష్టమైన, తనని కష్టపెట్టిన సినిమాలు ఉన్నాయట హిట్ మెషీన్ అనిల్ రావిపూడి కెరీర్‌లో. స్టార్ డైరెక్టర్ రాజమౌళి తరువాత అపజయమెరుగని డైరెక్టర్ ఎవరైనా ఉన్నారంటే అది హిట్ మెషీన్ అనిల్ రావిపూడి మాత్రమే. -పటాస్- నుంచి దర్శకుడిగా కెరీర్ ప్రారంభించిన అనిల్ రావిపూడి ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలని రూపొందించారు. ఇందులో ప్రతి సినిమా సూపర్ హిట్, బ్లాక్ బస్టర్ అనిపించుకున్నావే. ఎఫ్ 2తో సంక్రాంతి బ్లాక్ బస్టర్లకు తెరలేపిన అనిల్ రావిపూడి సరిలేరు నీకెవ్వరు, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు- వంటి సినిమాలతో సంక్రాంతి బ్లాక్ బస్టర్లని అందించి అపజయమెరుగని దర్శకుడిగా సరికొత్త ట్రాక్ రికార్డ్‌ని సొంతం చేసుకున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్‌కు కామెడీని జోడించి ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడంలో దిట్ట అని పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి వరుసగా ఇప్పటి వరకు 9 సినిమాలతో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిపించుకున్నారు. అయితే ఈ తొమ్మిది సినిమాల్లో అనిల్ రావిపూడిని అత్యంత కష్టంగా అనిపించిన సినిమాలు రెండు అని అట. ఈ విషయాన్ని ఓ పోడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ స్వయంగా ఆయనే అంగీకరించారు. ప్రతి సినిమాకు స్ట్రగుల్ అనేది ఉంటుంది. అయితే నాకు కాంప్లీకేటెడ్‌గా అనిపించిన సినిమా -భగవంత్ కేసరి- స్క్రిప్ట్. ఇందులో ఫన్ తక్కువ.. చాలా డ్రామా ఉంటుంది. సోషల్ కంటెంట్ ఉంది. విలన్ కాన్‌ఫ్లిక్స్ అందులో మళ్లీ ఫ్లాష్ బ్యాక్. కొద్దిగా వెయిట్ ఉన్న కథ. భగవంత్ కేసరి కథలో లోడ్ ఎక్కువ ఉంటుంది. -సరిలేరు నీకెవ్వరు- కథ కూడా అంతే. ఈ రెండు కథలు బాగా లోడ్ ఎక్కువ ఉన్న కథలు. ఈ రెండు నాకు కొంచెం టఫ్ అనిపించాయి. అయితే మిగతావన్నీ లైటర్ వేన్ స్క్రిప్ట్స్ బట్ ట్రీట్మెంట్ కష్టంగా ఉంటాయి. అయితే భగవంత్ కేసరి, సరిలేరు నీకెవ్వరు సినిమాలు కథ కష్టంగా ఉంటది ట్రీట్మెంట్ చాలా కష్టం. కానీ మిగతావి అలా కాదు. మిగత కథలు కామెడీ ప్రధానంగా సాగివి అయితే దేని కష్టం దానిదే కానీ భగవంత్ కేసరి, సరిలేరు నీకెవ్వరు చిత్రాలు మాత్రం లోడ్ ఎక్కువున్నవి కావడంతో కొంత కష్టంగా అనిపించాయి- అన్నారు.

ఈ రెండు సినిమాల్లో -భగవంత్ కేసరి- సినిమా సామాజిక అంశం నేపథ్యంలో రూపొందిన మూవీ కాగా, -సరిలేరు నీకెవ్వరు- దేశ భక్తి ప్రధానంగా రూపొందిన సినిమా. ఇందులో -భగవంత్ కేసరి- ఆధారంగా కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ -జన నాయగన్-గా రీమేక్ చేయడం తెలిసిందే. జనవరిలో రిలీజ్ కావాల్సిన ఈ మూవీ రాజకీయ వివాదం కారణంగా రిలీజ్ ఆలస్యం అవుతూ వస్తోంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com